Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగా ర్యాలీ

విజయవాడ Vijayawada | సంపుటి:14 | సంచిక:16 | మంగళవారం | మే 20, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.14 | Issue No.16 | Tuesday | 20 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# మాతృమూర్తులకు శుభవార్త..
# ఎన్టీఆర్ బేబీ కిట్లు పథకం పునరుద్ధరణ

ప్రజాభూమిప్రతినిధి,వెలగపూడి

ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్టీఆర్ బేబీ కిట్ పేరుతో ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవం అయిన తల్లులకు కిట్లు అందించనున్నారు. 2016లో ఈ ఎన్టీఆర్ బేబీ కిట్ పథకం ప్రారంభించారు. అయితే 2019 తరువాత బేబీ కిట్ పథకం ఆగిపోయింది.

బేబీ కిట్ పథకంలో ఏమేమి ఉంటాయి..

బేబీ కిట్‌లో దోమతెర, దుప్పటి, స్లీపింగ్ బెట్, యాంటీసెప్టిక్ లోషన్‌తో పాటుగా నాప్‌కిన్, డైపర్లు, షాంపూ వంటి 11 రకాల సామాగ్రి ఉంటుంది.

ఈ కిట్‌లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన తల్లులకు, ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే సమయంలో ఉచితంగా అందజేస్తారు. దీనికోసం 51 కోట్ల 14 లక్షల 77 వేలు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో కిట్ కు 1410/- ఖర్చు పెట్టనుంది ప్రభుత్వం.






# స్పీడ్‌గా నైరుతి రుతుపవనాలు..
## 26న రాయలసీమలోకి!

-బంగాళాఖాతంలో ద్రోణి, ఆవర్తనంతో తెలంగాణలో వర్షాలు

-రానున్న నాలుగు రోజులు పలు జిల్లాల్లో వర్షాలు

-కొన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

-5 డిగ్రీల వరకు తగ్గనున్న పగటి ఉష్ణోగ్రతలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

నైరుతి రుతుపవనాలు ఈ నెల 24 నాటికే కేరళను తాకే అవకాశాలున్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సాధారణం (జూన్ 1) కంటే ముందుగా 27 నాటికి రుతుపవనాలు కేరళను పలకరిస్తాయని వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసిన విషయం తెలిసిందే. పరిస్థితులు అనుకూలంగా మారడంతో వాటి గమనం వేగంగా ఉందని, ఇవే పరిస్థితులు కొనసాగితే 26 నాటికి రాయలసీమ, 29 నాటికి కోస్తాంధ్రలోకి ప్రవేశిస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.2013లో కేవలం 14 రోజుల్లోనే రుతుపవనాలు దేశమంతటా విస్తరించాయని, ఈ ఏడాది అంతకంటే వేగంగా కదులుతాయని వాతావరణ విభాగం తెలుపుతుంది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు అండమాన్, నికోబార్ దీవులకు పూర్తిగా విస్తరించాయి. సాధారణం కంటే ఐదు రోజులు ముందుగానే ఈ ప్రక్రియ పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో నెలాఖరు నాటికి వేసవి దాదాపుగా ముగిసినట్లేనని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేస్తోంది.

మిగతా 2లో


లోపలి పేజీలో

ఖరీఫ్ రబీ కాలంలో 12వేల 400 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశాం : మంత్రి నాదెండ్ల మనోహర్

# ఆడబిడ్డ నిధి అమలుకు మంగళం



- పీ4తో ఆడబిడ్డ నిధిని ఎలా ముడిపెడతారు?
- అక్కచెల్లెమ్మలను మోసగించడం చంద్రబాబుకు అలవాటే
- విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక సాక్షిగా బయటపడ్డ 'కూటమి' విభేదాలు
- పదవుల కోసం తప్ప ప్రజలకు మేలు చేయాలని వారు కలవలేదు
- సంఖ్యాబలం ఉండి కూడా కోరం లేక వాయిదా పడటం వెనుక మర్మం ఏమిటీ?:బొత్స సత్యనారాయణ

ప్రజాభుమి ప్రతినిధి,విశాఖపట్నం:

ఎన్నికల సందర్భంగా కూటమి పార్టీలు ఇచ్చిన 'ఆడబిడ్డ నిధి' హామీకి మంగళం పాడుతున్నాయని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లా డుతూ

"ఇటీవల ఓ సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఆడబిడ్డ నిధిని పీ4లో పెట్టాను అనడం దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. అంటే ఎన్నికలకు ముందు మహిళలను ఆడబిడ్డ నిధి పథకం అంటూ నమ్మించి, తీరా అధికారంలోకి వచ్చిన తరువాత వారిని పచ్చిగా మోసం చేయాలనే దుర్మార్గపు ఆలోచనతో చంద్రబాబు ఉన్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే...ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు ఆడబిడ్డ నిధి పేరుతో పద్దెనిమిది ఏళ్ళ నుంచి 59 ఏళ్ళ లోపు ఉన్న మహిళలకు నెలకు రూ.1500 ఇస్తానని హామీ ఇచ్చాయి. మూడు రోజుల కిందట చంద్రబాబు మాట్లాడుతూ ఈ పథకాన్ని పీ4లో పెట్టాను, దానిలో చూస్తాను అని చెప్పారు. పీ4కి, ఆడబిడ్డ నిధికి సంబంధం ఏమిటీ? ఏడాదికి రూ.18000 ఇస్తామ న్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొ స్తోంది. రాష్ట్రంలోని దాదాపు అర్హులైన కోటి మందికి పైగా మహిళలకు ఎప్పుడు ఆడ బిడ్డ నిధిని ఇస్తారు? బీజేపీ, జనసేనలు కూడా చంద్రబాబు మాటలను సమర్థిస్తున్నారా? ఆడబిడ్డ నిధిని ఎప్పుడు ఇస్తారో ప్రకటించాలని ప్రతిపక్షంగా వైయస్ఆర్‌సీపీ తరుపున డిమాండ్ చేస్తున్నాం.మహిళలకు ఆశ చూపి వంచించడం చంద్రబాబు నైజంఎన్నికలకు ముందు చంద్రబాబు, కూటమి పార్టీల నేతలు సూపర్ సిక్స్ హామీలు అంటూ ప్రజలను ఓట్లు అడిగారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ముందుగా మోసపోయేది మహిళలే.

మిగతా 2లో

# సముద్ర నాచుతో 45 రోజుల్లోనే ఆదాయం

విశాఖ జాలరి ఎండాడలో ఆర్టిఫిషియల్ రిఫ్‌ను ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు - కేరళ ప్రభుత్వ సంస్థతో ఏపీ మత్స్యశాఖ ఒప్పందం




ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:-

కేంద్ర సహకారంతో 150 కోట్లుతో విశాఖ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. విశాఖ జాలరి ఎండాడలో రాష్ట్ర మత్స్య శాఖా మంత్రి సీ వీడ్ సెంటర్లను ప్రారంభించారు. అనంతరం కేరళ ప్రభుత్వ మత్స్య సంస్థతో సముద్ర నాచు అభివృద్ధి చేసే పక్రియలో ఒప్పందం కుదుర్చుకున్నారు. విదేశాలలో సీ వీడ్‌కు చాలా డిమాండ్ ఉందని విశాఖలో 3 సీ వీడ్ సెంటర్లను ప్రారంభించినట్లే రాష్ట్ర వ్యాప్తంగా 22 సీ విడ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సముద్ర నాచు వల్ల 45 రోజుల్లోనే ఆదాయం వస్తుందని తెలిపారు.

మిగతా 2లో



టీడీపీ కార్యకర్తపై దాడి కేసు

నందిగం సురేష్‌కు రిమాండ్

2



విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా

- కదిరి మున్సిపాలిటీ కూటమి కైవసం

## భారత్ ఎన్ని విమానాలు కోల్పోయింది

- దేశానికి నిజం తెలియాలి'

- జైశంకర్ మౌనంపై రాహుల్ ప్రశ్నలు

# ప్రతిరైతుకు సోలార్ విద్యుత్ అందించి తీరుతాం: రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-




పాలమూరు బిడ్డల చెమటతోనే ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పాలమూరు అంటే తనకు ఎంతో గౌరవం అని అన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలబెడతానని చెప్పారు. ఈ సందర్భంగా పాలమూరులో సిఎం మాట్లాడుతూ..గిరిజనల కోసం ప్రత్యేక పథకాలు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ది అని చెప్పారు. అచ్చంపేటలో ప్రతిరైతుకు సోలార్ విద్యుత్ అందించి తీరుతామని తెలియజేశారు. సోలార్ విద్యుత్ అందించడమే కాదు.. ఆదాయం వచ్చేలా చేస్తామని రుణమాఫీ చేశామని తెలియజేశారు. వడ్లకు బోనస్ ఇస్తున్నామని, వరి వేసుకుంటే ఉరేనన్న దొర మాత్రం వరి వేసి అమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. రైతుల కోసం ఇప్పటి వరకు రూ. 60 వేల కోట్లు ఖర్చు చేశామని, 50 లక్షల పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఇస్తు న్నామని అన్నారు. మహిళలే ఆర్టిసి బస్సులు అద్దెకు తప్పుకునేలా చేశామని, మహిళా సంఘాలను పెట్రోలు బంకులకు యజమానులను చేశామని పేర్కొన్నారు. .2029 లోపు కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## అందాల పోటీలకు రూ. 300 కోట్లు...
## పుష్కరాలకు రూ. 35 కోట్లేనా?: బండి సంజయ్

కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద పుష్కర స్నానం ఆచరించిన బండి సంజయ్ పుష్కరాల ఏర్పాట్లకు రూ.35 కోట్లు చాలా తక్కువని విమర్శ

యూపీలో కుంభమేళాను బీజేపీ ఘనంగా నిర్వహించిందని గుర్తుచేశారు



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే పుష్కరా ల్లో స్నానం చేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సరస్వతీ నది పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానం ఆచరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

మిగతా 2లో



న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్' వివరాల బహిర్గతంపై కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. 'ఆపరేషన్ సింధూర్' సమయంలో భారత వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. జైశంకర్ ఈ విషయంపై మౌనంగా ఉన్నారని ఆరోపిస్తూ పలు ప్రశ్నలు సంధించారు.

మిగతా 2లో

ప్రజాభూమి

### ఈ ప్రభుత్వం నిత్యం ప్రజల కోసం పని చేస్తోంది: భట్టి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. నల్లమల డిక్లరేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. సంక్షేమం కోసం తెచ్చిన గొప్ప కార్యక్రమం ఇదని, అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు.కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం..ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు. రూ.వెయ్యి కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభిస్తున్నామని, జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు కూడా ఇస్తామని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## వంశీ విసిగిపోయారా?



వల్లభనేని వంశీ పేరు ఇపుడు ఏపీ అంతటా మారుమోగుతోంది. ఒకనాడు టీడీపీలో డైనమిక్ లీడర్ గా ఉండేవారు. ఆయన వరసగా రెండు సార్లు గన్నవరం అసెంబ్లీ సీటు నుంచి గెలిచి తన సత్తా చాటుకున్నారు. అలాంటి వంశీ వైసీపీలో చేరి తన పొలిటికల్ కెరీని ఇబ్బందుల్లోకి నెట్టుకున్నారని అంటున్నారు.

సొంత సామాజిక వర్గం ఆయనను దూరం పెట్టింది. వైసీపీలో కూడా ఎన్నికల్లో ఓటమి చెందాక ఆయన దూరంగా ఉంటున్నారు. పార్టీ తరపున కూడా సరైన గుర్తింపు లేదని ఆయన అనుచరులు అంటున్నారు. ఇక వంశీ ఫిబ్రవరి 13న అరెస్టు అయ్యారు. ఆయన అరెస్ట్ అయిన తరువాత జగన్ విజయవాడ జైలుకు వచ్చి ఒకసారి పరామర్శించారు. ఆ తర్వాత ఆయన గురించి వైసీపీ పెద్దలు పెద్దగా వాకబు చేసింది లేదని పట్టించుకున్నది లేదని అంటున్నారు.ఈ మధ్యలో వంశీ మీద వరసగా కేసుల మీద కేసులు పెడుతూ బెయిల్ వచ్చినా కూడా ఇంకా జైలులోనే ఉండేలా చేస్తున్నారు.

దాంతో పాటు ఆయన ఆరోగ్యం కూడా ఇబ్బందులో ఉంది. ఆయన రూపు రేఖలు కూడా బాగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో వంశీ మానసికంగా కూడా చాలా ఆందోళన చెందుతున్నారని అంటున్నారు. వంశీ అనుచరుల విషయం తీసుకుంటే వైసీపీ వారు పట్టించుకోవడం లేదు అని అంటున్నారు. దాంతో వంశీ బెయిల్ మీద బయటకు వస్తే ఏమి చేస్తారు అన్న చర్చ సాగుతోంది. ఆయన బయటకు వచ్చిన మీదట వైసీపీకి దూరం అవుతారని అంటున్నారు. పోసాని క్రిష్ణ మురళి వంటి వారు వైసీపీకి ఇప్పటికే దూరం అయ్యారు. ఇపుడు వంశీ కూడా అదే విధంగా చేస్తారు అని అంటున్నారు. మరి ఆయన అంతటితో సరిపెడతారా లేక వైసీపీ అధినాయకత్వం మీద విమర్శలు ఏమైనా చేసి మరీ షాకులు ఇస్తారా అన్న చర్చ సాగుతోంది.

ఇక గన్నవరంలో చూసుకుంటే వంశీ ప్లేస్ లో వైసీపీ ఇంచార్జి గా వేరే వారికి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ చూస్తోంది అని అంటున్నారు. పార్టీలో మొదటి నుంచి ఉంటూ వస్తున్న సీనియర్ నేత దుట్టా రామచంద్రరావు కుమార్తెకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తారు అని అంటున్నారు. ఈ రకంగా జరుగుతున్న కార్యక్రమాల గురించి కూడా తెలుసుకుని వంశీ అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుట.

మరి వంశీ వైసీపీకి దూరం అవుతారని జరుగుతున్న ప్రచారంలో నిజమెంత ఉందన్నది ఆయన బెయిల్ మీద వచ్చిన తరువాతనే తెలుస్తుంది అని అంటున్నారు. మరో వైపు చూస్తే వంశీ 2024 ఎన్నికల సమయంలోనే చెప్పేశారని ఒకవేళ తాను ఓటమి చెందితే రాజకీయాల నుంచి దూరం అవుతానని మళ్ళీ పోటీ చేయను అని ఆయన చెప్పారని అంటున్నారు.

సో వంశీ ఇక పాలిటిక్స్ కి పూర్తిగా దూరం అవుతారా లేక కొంతకాలం ఆగి మళ్లీ రీ ఎంట్రీ ఇస్తారా అన్నది చర్చగా ఉంది.



# ఆడబిడ్డ నిధి అమలుకు మంగళం

మొదటిపేజీ తరువాయి

వారిని సునాయాసంగా నమ్మించి మోసగించడం చంద్రబాబుకు అలవాటు. అరచేతిలో వైకుంఠం చూపి, మాయమాటలతో ఓట్లు దండుకోవచ్చని చంద్రబాబు భావిస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో డ్వాక్రా రుణమాఫీ అంటూ మహిళలను ఇలాగే మోసం చేశారు. ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వంలో కూడా ఇచ్చిన హామీల అమలుపై మాట్లాడటం లేదు. మహిళలకు ఉచిత బస్సును ఆగస్టు 15న ప్రకటిస్తామని లీకులు వదులుతున్నారు. తల్లికి వందనంను గత ఏడాది పూర్తిగా ఎగ్గొట్టేశారు. ఈ ఏడాది స్కూల్స్ తెరిచిన తరువాత ఇస్తామంటూ చెబుతున్నారే తప్ప, అది కార్యరూపంలోకి వస్తుందా అనేది అనుమానం. హామీలను ఎగ్గొట్టే చర్యలను ప్రతిపక్షంగా చూస్తూ ఊరుకోం. అక్కచెల్లెమ్మలకు న్యాయం జరిగే వరకు వైయస్ఆ ర్సీపీ వారికి అండగా నిలబడి పోరాడుతుంది.

విశాఖ జీవీఎంసీలో కూటమి పార్టీల్లో లుకలుకలు విశాఖపట్నం జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక సాక్షిగా కూటమి పార్టీల మధ్య ఉన్న లుకలుకలు బయటపడ్డాయి. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక కోరం లేకపోవడం వల్ల వాయిదా పడింది. కూటమి పార్టీలకు చెందిన కార్పోరేటర్ల మధ్య తేడాలు ఉండటం వల్ల కోరంకు సరిపడే కార్పోరేటర్లు ఈ ఎన్నికకు హాజరుకాలేదని తెలుస్తోంది. కూటమి పార్టీలకు అధికారం, దానిని అడ్డం పెట్టుకుని దోచుకోవడమే ముఖ్యం. ప్రజలకు మంచి పాలన అందించాలనే ఆలోచనే లేదు. తమకు మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు వస్తే, దానిని అడ్డం పెట్టుకుని దోచుకోవాలనేదే వారి ఉద్దేశం. కూటమి పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే, కోరంకు సరిపడే సంఖ్యాబలం ఉండి కూడా డిప్యూటీ మేయర్ ఎన్నికను ఎందుకు చేయించుకోలేకపోయారు. సుమారు 63 మంది కార్పోరేటర్లు వారికి ఉండి కూడా దాదాపు ఇరవై మందికి పైగా కార్పోరేటర్లు ఈ ఎన్నికకు గైర్హాజరు అయ్యారు. ఈ పరిణామాలను బట్టి చూస్తే, కూటమి పార్టీలకు అధికారం మాత్రమే ముఖ్యమని తెట్టతెల్లమవుతోంది.

రాష్ట్రంలో అస్తవ్యస్త పాలనరాష్ట్రంలో ఏడాది కాలంగా అస్తవ్యస్త పాలన సాగుతోంది. అన్నిచోట్లా సంఖ్యాబలం లేకపోయినా అధికార దుర్వినియోగంతో, పోలీసులను అడ్డం పెట్టుకుని, దౌర్జన్యాలతో పదవులను దక్కించుకుంటున్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులను కూడా పోలీసులు పట్టించుకోవడం లేదు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంపాలు చేస్తున్నారు. ఇది చాలా దురదృష్టకరం. ఏడాది కూటమి పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. ఆరు నెలలుగా జీవీఎంసీకి పూర్తిస్థాయి కమిషనర్ లేరు. ఇటువంటి కీలకమైన పోస్ట్‌లకు కూడా ఇన్‌చార్జ్‌లను నియమించి పాలన సాగిస్తున్నారు. ఇటువంటి పాలనను ఎప్పుడూ చూడలేదు. జీవీఎంసీ మేయర్ ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వెళ్ళిన 27 మంది కార్పోరేటర్లకు విప్ జారీ చేశాం.

చట్టప్రకారం ఎన్నికల అధికారి పదిరోజుల్లో దానిపై స్పందించి ఆ 27 మందికి నోటీస్‌లు ఇచ్చి, వారి స్పందనను మాకు తెలియచేయాలి. కానీ ఎన్నికల అధికారి నుంచి ఎటువంటి స్పందన లేదు. అంటే చట్టాన్ని ఏ విధంగా కించపరుస్తున్నారు, ఏ విధంగా రాజకీయ ఒత్తిళ్ళతో చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే రెండుసార్లు ఎన్నికల అధికారికి రెండుసార్లు రిమైండ్ ఇచ్చాం. ప్రస్తుత వేసవి సెలవులు పూర్తయిన తరువాత దీనిపై న్యాయస్థానంను ఆశ్రయిస్తాం.- స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వైయస్ఆర్‌సీపీ పూర్తి వ్యతిరేకంస్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడంలో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అంగీకరించేది లేదు. ఆనాడు ప్రధాని మోడీ సమక్షంలోనే వైయస్ జగన్ గారు చాలా స్పష్టంగా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. కానీ ఇటీవల ప్రధాని రాష్ట్రానికి వచ్చిన సందర్భంలో కూటమి ప్రభుత్వం మాత్రం ఎందుకు ప్రధానిని స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో ప్రశ్నించలేదు? స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకునేందుకు దేనికైనా సిద్దమ"ని బొత్స అన్నారు

### టీడీపీ కార్యకర్తపై దాడి కేసు
## నందిగం సురేష్‌కు రిమాండ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఉద్దండరాయునిపాలెంకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇసకపల్లి రాజుపై దాడి చేసిన కేసులో వైఎస్సార్సీపీ నేత, మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు మంగళగిరి న్యాయస్థానం జూన్ 2 వరకు రిమాండ్ విధించింది. తుళ్లూరు నుంచి భారీ బందోబస్తు మధ్య మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరీక్షల కోసం సురేష్‌ను తీసుకొచ్చారు. వైద్య పరీక్షల అనంతరం మంగళగిరి న్యాయస్థానంలో పోలీసులు సురేష్‌ను ప్రవేశపెట్టారు. టీడీపీ కార్యకర్త ఇసకపల్లి రాజుపై దాడి కేసులో నందిగం సురేష్‌ను ఆదివారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే.సురేష్ ను కోర్టులో ప్రవేశపెట్టే సమయంలో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. న్యాయస్థాన ప్రాంగణాన్ని ఖాళీ చేయించారు. సురేష్ అనుచరులు భారీగా న్యాయస్థానానికి చేరుకోవడంతో వారిని అక్కడి నుంచి వెళ్లగొట్టారు. అనంతరం రిపోర్టుని పరిశీలించిన న్యాయమూర్తి గతంలో సురేష్‌పై 12 కేసులు ఉన్నాయని, ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉండగా వ్యక్తిని హత్య చేసేందుకు కుట్ర పన్నిన నేపథ్యంలో రిమాండ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం భారీ బందోబస్తు మధ్య నందిగం సురేష్‌ను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.

ఇదీ జరిగింది: రాజధాని పరిధిలోని ఉద్దండరాయునిపాలెంకి చెందిన టీడీపీ కార్యకర్త రాజుపై శనివారం రాత్రి మాజీ ఎంపీ నందిగం సురేశ్ దాడికి పాల్పడ్డారు. రాజుపై నందిగం సురేశ్‌తో పాటు ఆయన సోదరుడు ప్రభుదాసుతో పాటు మరికొంతమంది దాడి చేశారు. ఈ ఘటనపై బాధితుడి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, నందిగం సురేష్ ను ఆదివారం అరెస్టు చేశారు.మొత్తం 11 మంది నిందితులు: హత్య చేయాలనే ఉద్దేశంతోనే దాడికి పాల్పడ్డారని, సురేశ్‌పై బీఎన్ఎస్ చట్టప్రకారం 141(1),127(2),109(1),351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. ఈ కేసులో మొత్తం 11 మంది నిందితులు ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న సురేశ్‌పై మరో కేసు నమోదు కావడంతో బెయిల్ రద్దు చేసే విషయంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఇప్పటికే పోలీసులు స్పష్టం చేశారు.

## భారత్ ఎన్ని విమానాలు కోల్పోయింది

మొదటిపేజీ తరువాయి

"విదేశాంగ మంత్రి జైశంకర్ వహించడం కేవలం సమాచారాన్ని వెల్లడించకపోవడం మాత్రమే కాదు. అదొక విపత్కర పరిణామం. మరోసారి అడుగుతున్నాను. పాకిస్థాన్ పై దాడుల గురించి ఆ దేశానికి ముందే తెలియడం వల్ల ఎన్ని భారతీయ విమానాలను కోల్పోయాం? ఇది తప్పిదం కాదు. నేరం. దేశానికి నిజం తెలియాలి." అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. దీనికి జైశంకర్ గతంలో మాట్లాడిన వీడియోను జోడించారు.

## విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా
### - కదిరి మున్సిపాలిటీ కూటమి కైవసం

ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:-

విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడింది. ఎన్నికల అధికారి కోరం లేక ఎన్నిక మంగళవారానికి వాయిదా వేశారు. మేయర్ అభ్యర్థిగా జనసేన కార్పొరేటర్ దల్లి గోవింద్ పేరును ఖరారు చేశారు. జనసేన అధిష్ఠానం సోమవారం సీల్డ్ కవర్‌లో గోవింద్ పేరు పంపింది.మొత్తం 20 మందికిగాను ఏడుగురు మాత్రమే హాజరు కావడంతో తిరువూరు నగర పంచాయతీ ఛైర్మన్ కోరం లేక ఎన్నిక మంగళవారానికి వాయిదా పడింది. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. కార్యాలయం లోపలికి వెళ్లే విషయమై టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఇక్కడ గతంలో చైర్ పర్సన్‌గా వ్యవహరించిన గత్తం కస్తూరిబాయి రాజీనామాతో ఎన్నిక అనివార్యమైంది. వైఎస్సార్సీపీకి 17 మంది, టీడీపీ తరపున ముగ్గురు కౌన్సిలర్లు ఉండగా కొందరు వైఎస్సార్సీపీ నేతలు టీడీపీ వైపు మొగ్గు చూపడంతో ఎన్నిక ఉత్కంఠభరితంగా మారింది.ఈ నేపథ్యంలో పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికకు ముందు కొందరు వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు టీడీపీ జెండాలు వేసుకున్నారు. ఎన్నికల్లో పాల్గొనే విషయమై ఒకరినొకరు తోసుకోవడంతో హడావిడి నెలకొంది. దేవినేని అవినాష్ రావడంతో ఉద్రిక్తత పెరిగింది. అవినాష్ గో బ్యాక్ అంటూ తెలుగుదేశం కార్యకర్తలు నినాదాలు చేశారు. వెంటనే పోలీసులు సర్దిచెప్పారు.విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపాలిటీని కూటమి కైవసం చేసుకుంది. మున్సిపాలిటీ ఛైర్మన్‌గా టీడీపీ నేత శరత్‌బాబు ఎన్నికయ్యారు. గత ఛైర్మన్ మురళీకృష్ణారావుపై గత నెల 29న అవిశ్వాసం పెట్టగా ఆయన పదవి కోల్పోయారు. 20 మంది సభ్యుల మద్దతుతో మున్సిపాలిటీ కూటమి కైవసమైంది. ఛైర్మన్‌గా టీడీపీకి చెందిన శరత్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శ్రీసత్యసాయి జిల్లా వైఎస్సార్సీపీ ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరుతో రామగిరి ఎంపీపీ ఎన్నిక మూడోసారి వాయిదా పడింది. కోరం లేనందున గతంలోను ఈ ఎన్నిక రెండు సార్లు వాయిదాపడింది. కదిరి మున్సిపాలిటీ కూటమి వశమైంది. మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికకు వైఎస్సార్సీపీకి చెందిన 11 మంది కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. టీడీపీకి చెందిన 25 మంది సభ్యులు పదో వార్డు కౌన్సిలర్ దిల్షాదున్నిసాను ఛైర్‌పర్సన్‌గా, 21వ వార్డు కౌన్సిలర్ సుధారాణి, రాజశేఖర్ ఆచారిని వైస్ ఛైర్మన్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అభినందనలు తెలిపారు.

జీఎంసీ మేయర్ అభ్యర్థిగా కోవెలమూడి రవీంద్ర - ఖరారు చేసిన టీడీపీ అధిష్టానం

పల్నాడు జిల్లా నరసరావుపేట మండల వైస్ ఎంపీపీని టీడీపీ కైవసం చేసుకుంది. కొత్తపాలెం ఎంపీటీసీ మచ్చు సువార్తమ్మ వైస్ ఎంపీపీగా ఎన్నికయ్యారు. సువార్తమ్మకు నరసరావుపేట ఎంపీడీవో డిక్లరేషన్ పత్రాన్ని అందజేశారు. సువార్తమ్మకు స్థానిక ఎమ్మెల్యే అరవిందబాబు, గ్రంథాలయ ఛైర్మన్ కోటేశ్వరరావు అభినందనలు తెలిపారు.

# స్పీడ్‌గా నైరుతి రుతుపవనాలు

మొదటిపేజీ తరువాయి

తూర్పు మధ్య అరేబియా సముద్రంలో కర్ణాటక తీరంలో బుధవారం ఉపరితల ఆవర్తనం ఏర్పడనుంది. ఇది గురువారం నాటికి అల్పపీడనంగా, తర్వాత మరింత బలపడుతుందని అంచనా. దీని ప్రభావంతో రుతుపవనాలు మరింత వేగంగా ముందుకు కదిలే అవకాశాలున్నాయని వివరిస్తుంది.

ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో తెల్లవారు జాము నుంచి ఉరుములు మెరుపులతో వర్షం బీభత్సం సృష్టించింది. నగరంతో పాటు కొత్తపట్నం మండలం మోతిమాల, పాదర్తి, రంగయ్యపాలెం, ఆలూరు, అల్లూరు, ఈతముక్కల, రాజుపాలెం ఆయా గ్రామాల్లో జోరు వాన కురవడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. నగరంతో పాటు కొత్తపట్నం గ్రామాల్లో రోడ్లు జలమయమయ్యాయి. వర్షం దెబ్బకి ఆయా కాలనీల్లో ఆటోలు వెళ్లలేకపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద పెద్ద సంఖ్యలో వాన నీరు నిలిచిపోయింది. పంటలు వేసుకునే సమయంలో ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం పంటలకు ఎంతో మేలు కలిగిస్తుందని వారు భావిస్తున్నారు.

ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి మున్సిపాలిటీలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి జిల్లా పరిషత్ పాఠశాల, మండల అభివృద్ధి కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాలు నీట మునిగాయి.ఆ జిల్లాల్లో పిడుగులు: నేడు రాయలసీమ, కోస్తాంధ్ర జిల్లాల్లో కొన్ని చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ విభాగం తెలిపింది. చాలా చోట్ల చెదురుమదురుగా భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. కొన్నిచోట్ల ఎండ తీవ్రత అధికంగా నమోదు అయ్యే సూచనలు ఉన్నాయంది. ప్రకాశం, పశ్చిమ గోదావరి, కోనసీమ జిల్లాల్లో ఉరుములు పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.

### తెలంగాణలో నాలుగు రోజులు వర్షాలు..
### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్!

కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. కొన్నిచోట్ల భారీ వర్షాలు కూడా నమోదయ్యే సూచనలున్నాయని, ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది. ఈ వర్షాల వల్ల రాష్ట్రంలో ఎండల తీవ్రత తగ్గి, పగటి ఉష్ణోగ్రతలు సుమారు ఐదు డిగ్రీల వరకు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

ముందుగానే కేరళకు నైరుతి

భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాల ప్రకారం, నైరుతి రుతుపవనాలు అనుకున్న సమయం కంటే ముందుగానే కేరళ తీరాన్ని తాకే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం మే 24వ తేదీనే కేరళలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోపు తెలంగాణలోకి కూడా ప్రవేశించే అవకాశాలు ఉన్నాయి.

## సముద్ర నాచుతో 45 రోజుల్లోనే ఆదాయం

మొదటిపేజీ తరువాయి

ఇదే సమయంలో కేజ్ కల్చర్ ద్వారా మంచి మత్స్య సంపదను అభివృద్ధి చేసుకోవచ్చు అన్నారు.

గత ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర పేరుతో మొత్తం లూటీ చేసిందని అలానే ఆ ఐదేళ్లలో కేంద్ర నిధులనూ సరిగా వినియోగించలేదని విమర్శించారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి మత్స్యకార్లు అభివృద్ధి అవ్వాలని సూచించారు.

ట్రాన్స్ పొండర్స్ ఉండటం వల్ల మత్స్యకారులకు ఉపయోగంగా ఉంటుందని అన్నారు. నూతన పద్ధతులు వల్ల దూరం వెళ్లాల్సిన అవసరం లేకుండా మత్స్య సంపద దొరుకుతుందని తెలిపారు.

మత్స్యశాఖ అభివృద్ధికి కేంద్ర నిధులు ఇస్తోందని అలానే సీ వీడ్‌ను ఆధారం చేసుకొని చిన్న పరిశ్రమగా అభివృద్ధి చేస్తామని మంత్రి అచ్చెన్న తెలిపారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి...

## స్పష్టమైన సమాచారంతో అర్జీలకు పరిష్కారం చూపండి..డిఆర్వో ఎం లక్ష్మి నరసింహం.

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:



అర్జీదారుడు సంతృప్తి చేందేలా స్పష్టమైన సమాచారంతో ఆర్జీలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం అన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారుఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు కింది స్థాయి సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని అర్జీలు పునరావృతం కాకుండా సమస్యలను పరిష్కరించి అర్జిదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం పై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారన్నారు. సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజలు ఎండ వేడిమిని సైతం లెక్కచేయక సుదీర ప్రాంతాల నుండి తరలి వచ్చి సమస్యలపై ఆర్జీలను సమర్పిస్తున్నారన్నారు. వారి ఆశలను నేరవేర్చి సమస్యలకు పరిష్కారం చూపడంలో జవాబుదారితనంతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం అన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 23, ఎంఏయుడి 8, పంచాయతీరాజ్ 5, సర్వే 5, పౌరసరఫరాలు 4, పోలీస్ శాఖకు 3, డిఆర్డిఏ 2, వైద్య 2, కోఆపరేటివ్ 2, హౌసింగ్, ఏపిసిపిడిసిఎల్, డ్వామా, విద్య, దేవాదాయ శాఖ, అటవీ, జలవనరులు, సమగ్ర శిక్ష, ఎస్సీ కార్పోరేషన్‌కు సంబంధించిన ఒక్కొక్క అర్జీతో కలిపి మొత్తం 63 అర్జీలను స్వీకరించడం జరిగిందని ఇందులో 25 అర్జీలను స్వయంగాను 38 అర్జీలను అన్‌లైన్ ద్వారా స్వకరించిన్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం తెలిపారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు

## ప్రజలు, అధికారుల భాగస్వామ్యంతో ఈ నెల 21న బీచ్ రోడ్లో ప్రాథమిక వేడుకలు

## వీసీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి విశాఖపట్నం




జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని, ఇప్పటికే అనువైన స్థలాలను గుర్తించామని, ఇతర ప్రక్రియలు మొదలు పెట్టామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వేడుకల నిర్వహణపై రాష్ట్ర సచివాలయం నుంచి సోమవారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. ఇప్పటికే అనువైన స్థలాలను గుర్తించామని, శిక్షకుల ద్వారా శిక్షణలు ప్రారంభించామని చెప్పారు. దీనిలో భాగంగా మాసోత్సవాలను నిర్వహించేందుకు ప్రణాళికలు రచించినట్లు వెల్లడించారు. ఈ నెల 21న విశాఖ బీచ్ రోడ్లో 500 మందితో ప్రాథమిక వేడుకులను ప్రారంభించి ఈ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించేందుకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఆ రోజు నుంచి మండల, గ్రామ స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు, శిక్షణలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. జూన్ 21న ప్రధాన కార్యక్రమ నిర్వహణకు సంబంధించి విధివిధానాలు ఖరారు అయిన వెంటనే పూర్తిస్థాయి చర్యలు చేపడతామని సీఎస్ కు వివరించారు. కలెక్టరేట్ వీసీ హాలు నుంచి వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు

# పల్లా శ్రీనివాస్ పై అన్ని పార్టీల మద్దతుతో న్యాయ పోరాటం కొనసాగిస్తా...

## ఎమ్మెల్యే పదవి నుంచి భర్తరఫ్ చేయాలి

## ఇది నా వ్యక్తిగత పోరాటం... టిడిపి పార్టీకి సంబంధం లేదు

## ఈ పోరాటానికి అన్ని పార్టీల మద్దతు కోరుతున్నాను.

## తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్

ప్రజాభూమి విశాఖపట్నం





టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ పై తాను వ్యక్తిగతంగా న్యాయపోరాటం చేస్తున్నాను అని,ఈ పోరాటానికి కాంగ్రెస్, వైసిపి, సిపిఐ ,సిపిఎం, లోక్సత్తా మొదలైన పార్టీల మద్దతు కోరుతున్నట్టు తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ తెలిపారు. న్యూ కాలనీలోని సింకా గ్రాండ్ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ మద్దతు కోరినట్లు చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నిస్తే చంపేస్తామని గాజువాక టిడిపి నాయకులు బెదిరిస్తున్నారు. ఆయన మనుషులు నన్ను హత్య చేసేందుకు ప్రయత్నించారని,100 మంది ఒకేసారి దాడి చేసి చంపే ప్రయత్నం చేశారన్నారు. గాజువాకలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేదన్నారు. దీనిపై పోలీస్ కమిషనర్ను కలిశానని, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై నాకు పూర్తి విశ్వాసం ఉందన్నారు.ఆయన దీనిపై దృష్టి సారించి తనపై జరిగిన దాడిని ఖండించాలని, హోటల్ లో జరిగిన దాడి సంఘటన వీడియో తెప్పించుకుని చూడాలని కోరారు. ఈ దాడి నా ఒక్కడి మీద జరిగింది కాదని, తెలుగు ప్రజలపై జరిగిన దాడిగా చూడాలన్నారు. పల్లా శ్రీనివాసరావు ఒక మాఫియా లా తయారయ్యాడని చెప్పారు. అతనిపై సిబిఐ, కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేశానన్నారు. తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పల్లా శ్రీనివాస్ సిబిఐ దర్యాప్తు కోరుకోవాలన్నారు. నేను ఎవరికీ భయపడనని అన్నారు, చివరిదాకా పోరాటం చేస్తానన్నారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం అని భావించామని అయితే టిడిపి నాయకులు జగన్ కంటే అరాచకంగా తయారయ్యారన్నారు. శాంతియుతమైన విశాఖలో పల్లా శ్రీనివాసు అండ్ గ్యాంగ్, పల్లా కార్తీక్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, వెనక్కుండి నడిపిస్తారని అనడం సరికాదన్నారు. పల్లా శ్రీనివాస్ దగ్గర ఉన్న మురళి అతని వ్యవహారాలన్నీ చూస్తారని, సెటిల్మెంట్లు, కలెక్షన్ అన్ని అతనే చేస్తారన్నారు. పల్లా శ్రీనివాసపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్న అన్నారు. ఎమ్మెల్యే పదవి నుంచి భర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రిని కోరుతున్నాం అన్నారు. అన్ని పార్టీల మద్దతుతో న్యాయ పోరాటం కొనసాగిస్తానన్నారు. రక్షణ కోసం తాను పోలీస్ కమిషనర్ ని గన్ లైసెన్స్ కూడా అడుగుతానని చెప్పారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీ కోసం" లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి.

# 1100 కాల్ సెంటర్ నెంబర్ కు ఫిర్యాదులు అర్జీలు తెలపండి

## ఆర్డీవో కృష్ణ నాయక్

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం




ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్ డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదిక లో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పి జి ఆర్ ఎస్ మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 8 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదానికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే విజన్ ఏ 2047 లక్ష్యాల సాధనలో తొలిమెట్టు

- నిబద్ధతతో, నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలి
- అర్జీల పరిష్కారంలో సంతృప్తి అనేది అత్యంత ప్రధానం
- సమస్యకు తప్పక పరిష్కారం లభిస్తుందనే భరోసా అధికారులు కల్పించాలి
- అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపితే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.



ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందిన అర్జీల పరిష్కారంలోనూ.. సంక్షేమం, అభివృద్ధిలోనూ జిల్లాను నెంబర్ 1గా నిలిపేందుకు అధికారులు కృషిచేయాలని, ప్రతి అర్జీని సకాలములో నాణ్యవంతంగా పరిష్కరించాలని.. విజన్ ఏ 2047 లక్ష్యాల సాధనలో ప్రజా సమస్యల పరిష్కారమే తొలి మెట్టని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ప్రతి సోమవారం నిర్వహించే జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం జగ్గయ్యపేట బి. కన్వెన్షన్ లో నిర్వహించారు. శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)తో కలసి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. నందిగామ డివిజన్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం విజయవాడలో జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని.. అయితే వేసవి నేపథ్యంలోనూ అదేవిధంగా డివిజన్ స్థాయిలో కూడా ప్రణాళిక ప్రకారం జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాలను నిర్వహించాలనే ఉద్దేశంతో సోమవారం జగ్గయ్యపేటలో జిల్లాస్థాయి పీజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నిర్దిష్ట గడువులోగా సమస్యను పరిష్కరించడం ఎంత ప్రధానమో అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించడం అంతే ప్రధానమని, అర్జీల పరిష్కార సంతృప్తి స్కోర్ ను పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలకు సంబంధించి అధిక అర్జీలు అందుతున్నాయని వీటిపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కరించాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి పీజీఆర్ఎస్ కార్యక్రమంపై ప్రత్యేకంగా దృష్టి సారించారని క్రమం తప్పకుండా ప్రతి అంశంపైనా సమీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తహసీల్దార్లు ఎంపీడీవోలు, సర్వేయర్లు తదితరులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.సమస్య పరిష్కార సామర్థ్యం అనేది పాలనపై ప్రజల్లో విశ్వాసం పెంచుతుందని, ప్రతి అర్జీని పారదర్శకత, జవాబుదారీతనంతో పరిష్కరించాలన్నారు.

**మొత్తం 461 అర్జీలు:**

మొత్తం 461 అర్జీలు స్వీకరించగా.. వీటిలో నందిగామ మండలానికి చెందినవి 38, చందర్లపాడు నుంచి 8, వీరుల్లపాడు నుంచి 4, కంచికచర్ల నుంచి 8, పెనుగంచిప్రోలు నుంచి 56, వత్సవాయి నుంచి 44, జగ్గయ్యపేట మండలం నుంచి 222 అర్జీలు రాగా మిగిలినవి ఇతర మండలాల నుంచి వచ్చాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి వారం రోజుల్లోగా కార్యాచరణ నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, నందిగామ ఆర్డీవో కె. బాలకృష్ణ, డి.ఆర్.డి.ఎ పీడీ ఏఎన్వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్య కుమారి, డీఎస్పీలు ఏబీజీ తిలక్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, హిమోఫీలియా వ్యాధులపై అవగాహన కల్పించాలి

- వ్యాధిగ్రస్తులను ప్రాథమికంగా గుర్తించి చికిత్స అందజేత
- రాష్ట్రంలో 2,100 మంది తలసేమియా పేషెంట్లు
- తలసీమియా, సికిల్ సెల్, అనీమియాలకు ప్రభుత్వం ఉచితంగా స్క్రీనింగ్
- మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభుమి ప్రతినిధి, విజయవాడ:




తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, హిమోఫీలియా వ్యాధులు జన్యుపరంగా వచ్చేవని, వీటిపై ఇంకా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గుణదల హయత్ ప్లేస్ హోటల్ లో సోమవారం రక్త సంబంధిత వ్యాధుల నిర్ధారణ మరియు చికిత్సలో ఆధునిక పద్ధతులపై రెండు రోజుల శిక్షణ మరియు అవగాహనా కార్యక్రమాన్ని నేషనల్ హెల్త్ మిషన్, హీమోఫోలియా సొసైటీ లు సంయుక్తంగా ఏర్పాటు చేశారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అగ్ర స్థానంలో నిలపాలన్నదే కూటమి ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 1900 మంది హిమోఫీలియా బాధితులున్నారని, దాదాపు 2,100 మంది తలసీమియాతో... ఇదే సంఖ్యలో సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారన్నారు. ఇది జన్యుపరంగా వారసత్వంగా వస్తున్న వ్యాధి అని, దీనికి మందులు వాడుతూనే ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధిని ముందుగా గుర్తించడం చాలా ముఖ్యమన్నారు. బాధితుల్ని గుర్తించి వారికి క్రమం తప్పకుండా ఉచితంగా రక్త మార్పిడిని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని 5 ఐసిహెచ్‌యస్ సెంటర్ల ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్ష చేస్తున్నామన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స, మందులు అందిస్తోందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, హిమోఫీలియా వ్యాధులు బారినపడిన వారికి నెలకు రూ. 10 వేల పెన్షన్ కూడా అందిస్తుందన్నారు. రాష్ట్రంలో 40 సంవత్సరాల లోపు ఉన్న గిరిజన ప్రాంతాల్లో ప్రజలు 19 లక్షల మందికి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ చేయాల్సి ఉండగా 10 లక్షల 50 వేల మందికి ఇప్పటి వరకు స్క్రీనింగ్ చేశామన్నారు, ఆ ప్రక్రియ ఇంకా కొనసాగుతుందని త్వరలోనే దీనిని పూర్తి చేయల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో 19,000 మంది పైగా క్యారియర్స్ ఉన్నారన్నారు. 2,100 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యిందన్నారు. జన్యుపరమైన సికిల్‌సెల్ ఎనీమియా స్క్రీనింగ్ తర్వాత గుర్తింపు కార్డులిస్తున్నా మన్నారు. నోడల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల పాటు శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఇది కొత్త ఆవిష్కరణలకు దారితీసే విధంగా ఉపయోగపడుతుందన్నారు. తలసీమియా, హిమోఫీ లియా, సికిల్ సెల్ ఎనీమియా విభాగాల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ఓరియెంటేషన్ వైద్యులకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. వైద్య సేవలు మరింత మందికి ఉచితంగా అందించడంతోపాటు లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. హీమోఫి లియా మరియు తలసీమియా వ్యాధిగ్రాస్తులకు బ్లీడింగ్ అవుతుందో లేదో తెలియదని, నోడల్ ఆఫీసర్లు పేషెంట్ల పరిస్థితి, వారిని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ బ్లీడింగ్ ఆపడానికి అవసరమైన మందులు పేషెంట్ కు ప్రభుత్వం తరపున ఉచితంగా అందించాల్సి ఉందన్నారు. హిమోఫిలియా సోసైటీ, రెడ్‌క్రాస్ సంస్థలు వీటిపై అవగాహన కల్పించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకొచ్చి భాగస్వాములవ్వాలని కోరుతున్నామన్నారు. తలసీమియా పేషెంట్స్ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి తమ సామాజిక బాధ్యతగా ఫండ్ రేజింగ్ కార్యక్రమాన్ని విజయవాడలో చేపట్టారన్నారు. ఇది వారసత్వంగా వచ్చే వ్యాధి అని దీనికి జీవితాంతం మందులు వాడాల్సి ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో మేనరికాల వల్ల సికిల్ సెల్ ఎనీమియా వచ్చే అవకాశం ఉందని, దీనిపై వారిలో అవగాహన కల్పించాలన్నారు. సికిల్ సెల్ అనీమియా తో ప్రాణాలు పోగొట్టుకోకుండా కాపాడాటం కోసం వారిని గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సికిల్ సెల్ అనీమియాతో ప్రాణాలను కోల్పోకూడదన్నారు. జీన్ ఎడిటింగ్ అనే కొత్త సాంకేతికత అందుబాటులోకి వస్తుందన్నారు. మన ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎంతో నైపుణ్యం ఉన్న ప్రొఫెసర్లు ఉన్నారని ఎవరికీ తీసిపోని విధంగా తమ సేవలను పేద పేషెంట్ల కోసం వారు వినియోగించాలన్నారు. ముందుగా వ్యాధులపై అవగాహన కోసం ప్రచురించిన పోస్టర్స్ ను మంత్రి రిలీజ్ చేశారు. కార్యక్రమంలో ఏపీశాక్స్ ఏపీడీ (ఇన్ చార్జ్) డాక్టర్. కామేశ్వర ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్. ప్రసన్న, స్టేట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్. దేవి, హిమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్ కార్యదర్శి డాక్టర్ ఎన్వీఎస్వీ ప్రసాద్, సికిల్ సెల్ ఎనీమియా నోడల్ ఆఫీసర్లు, 5 ఐసిహెచ్‌యస్ సెంటర్ల నోడల్ ఆఫీసర్లు, డాక్టర్. రామచంద్రరాజు, డాక్టర్. వైడీ రామారావు, వైద్యులు, తదితరలు పాల్గొన్నారు.


# అప్పులను రుణమాఫీ చేయడం గురించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి వినతి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలో ప్రాథమిక సహకార పరపతి సంఘంలో రుణాలు పొంది మొండి బకాయిలుగా ఉన్న వారిని సొసైటీ సిబ్బంది ఇబ్బందులకు గురిచేసి మానసిక ఒత్తిడికి లోన అయ్యేవిధంగా వ్యవహరిస్తున్నారని సోమవారం రైతులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బరింకలపాడు చేరుకొని ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి మొరపెట్టుకున్నారు. మిగిలిన బ్యాంకులు ఇచ్చినట్లు (ఓటిఎస్) వన్ టైం సెటిల్మెంట్ ఇవ్వాలని ఆ దిశగా సంబంధిత శాఖ మంత్రివర్యులతో చర్చించాలని రైతులు ఎమ్మెల్యేని కోరారు. అలాగే తీసుకున్న దానికన్నా వడ్డీ రేట్లు అధికంగా విధించడంతో తాము కట్టే అసలు కూడా వడ్డీలో జమవుతున్నాయని సొసైటీ సిబ్బంది చెప్పడం బాధాకరంగా ఉందని రైతులు వాపోయారు. చనిపోయిన వారి పేర్లతో అప్పులు ఉన్న వారికి తెలియకుండా సొసైటీ సిబ్బంది నోటీసులు కూడా జారీ చేయకుండా మైక్ ప్రచారం ఇంటింటికి పాంప్లెట్లు పంచడం రైతుల గౌరవానికి భంగం కలిగించేలా ఉందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొసైటీలో రుణాలు తీసుకొని 12 సంవత్సరాల దాటితే ఏ సొసైటీలో కూడా ఆ యొక్క బతికి ఉండదని అలాంటి లోన్ల విషయంలో కూడా సొసైటీ సిబ్బంది రైతులను డబ్బులు డిమాండ్ చేసి కట్టమని హింసిస్తున్నారని అన్నారు. అలాగే సొసైటీ కార్యదర్శి, బ్రాంచ్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని వారిపై రైతులు ఎమ్మెల్యే కి పిర్యాదు చేశారు.

ఈ విషయంపై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గం లోని సుమారు 200 మంది రైతులు క్యాంపు కార్యాలయానికి వచ్చి కలవడం జరిగిందని, సొసైటీల్లో భూములు తనకా పెట్టి లోన్ తీసుకున్న రైతుల వద్ద రుణ బాకీ కంటే ఎక్కువ మొత్తంలో రైతులను చెల్లించమనటం నా దృష్టికి వచ్చిందని, కట్టిన బకాయిలు కూడా అధికారులు నోటీసులు జారీ చేయడం, మొండి బకాయిలు కట్టడం లేదని ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా మైక్ ప్రచారం చేసి ఇంటింటికి పాంప్లెట్లు పంచడం అనేది మంచి పద్ధతి కాదని రైతుల పరువులకు భంగం కలిగించకుండా వ్యవహరించాలని కోరారు. తక్షణమే నియోజకవర్గంలో ఉన్న సొసైటీల పరిధిలో రైతుల రుణాలకు సంబంధించి మొండి బకాయిలకు సంబంధించి వన్ టైం సెటిల్మెంట్ అలాగే డెత్ కేస్ లిస్టులను రద్దు చేసే విధంగా సంబంధించిన అధికారులతో అలాగే సంబంధిత మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి రైతులు సమస్య పరిష్కారం అయ్యేలాగా చూస్తానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హామీ ఇచ్చారు. అలాగే రైతుల పట్ల ఇబ్బందికరంగా వ్యవహరించిన సొసైటీ సిబ్బంది కి కూడా తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని అన్నారు.



# జీవీఎంసీ ఉప మేయర్ ఎన్నిక నేటికీ వాయిదా

## విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్, అదనపు మెజిస్ట్రేట్ , ఎన్నికల అధికారి మయూర్

ప్రజాభూమి విశాఖపట్నం

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ఉప మేయర్ ఎన్నికకు సంబంధించి ప్రత్యేక సమావేశం క్వారమ్ లేనందున వాయిదా వేయడమైనదని విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్, అదనపు మెజిస్ట్రేట్ మరియు ఎన్నికల అధికారి మయూర్ అశోక్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955 లోని సెక్షన్ 90 ప్రకారం ఉప మేయర్ ఎన్నికల కొరకు మే 19, 2025 ఉదయం 11 గంటలకు నిర్వహించిన కార్పొరేషన్ ప్రత్యేక సమావేశంను నియమావళి 2005 యొక్క నియమం 5 ప్రకారం క్వారమ్ లేకపోవడం వలన నేటికీ అనగా మే 20, 2025 మంగళవారం ఉదయం 11 గంటలకు వాయిదా వేయడమైనదని ఎన్నికల అధికారి తెలిపారు

## జీవో నెంబర్ 3 రద్దు తోనే గిరిజన యువతకు అన్యాయం.

### సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



జీవో నెంబర్ 3 రద్దు తోనే గిరిజన యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం కొరకు ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని సోమవారం కృష్ణ చైతన్య సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను గిరిజన నిరుద్యోగ యువతీ యువకులతో ప్రత్యేక డిఎస్సి ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం హయాంలో జిఒ నెంబర్ 3 అమలకు నోచుకోకపోవడం వలన గిరిజనులకు అన్యాయం జరిగిందని, జీవో నెంబర్ 3 ను కూటమి ప్రభుత్వం పున:రుద్ధరణ చేసి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి కారం ధారయ, సిపిఐ నాయకులు బేతి కిషోర్, మడకం దుర్గారావు, తెల్లం మునీశ్వరరావు ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నాయకులు కురసం రామలక్ష్మి, బుద్ధుల ముత్యాలమ్మ, నడపాల సోమరాజు, కె.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా భారత త్రివిధ దళాలకు మద్దతుగా కొయ్యలగూడెం లో తిరంగా ర్యాలీ

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం కేంద్రంలో సోమవారం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా భారత త్రివిధ దళాలకు మద్దతుగా కొయ్యలగూడెం మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు, రాష్ట్ర ట్రేకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పాల్గొన్నారు. కొయ్యలగూడెం ప్రధాన కూడలి నుండి రోటరీ క్లబ్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ లో భాగంగా జయహో ఆపరేషన్ సింధూర్, భారత్ మాతాకి జై, అంటూ నినాదాలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహాల్గామ్ లో గత నెల 22న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది టూరిస్టులు మృతి చెందారని, దీంతో ఆపరేషన్ సింధూర పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలను భారత ధ్వంసం చేసిందని, ఆ దాడిలో వంద మందికి పైగా టెర్రరిస్టులు హతమయ్యారని అన్నారు. ఆపరేషన్ సింధు సక్సెస్ అవడంతో తిరంగా ర్యాలీని నిర్వహించినట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వీర మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భీమవరం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా బొండా రాంబాబు ఎన్నిక

భీమవరం ప్రజా భూమి



భీమవరం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని లయన్ చిలువూరి కృష్ణంరాజు (పాస్ట్ మల్టిబుల్ లయన్స్ జిల్లా ఛైర్మెన్) కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా బొండా రాంబాబు, కార్యదర్శి గా అల్లు తులసి ప్రసాద్, కోశాధికారి గా కనగర్ల విజయ రామకృష్ణ లు ఎన్నికైయ్యారు. ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని, సమాజ సేవ కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను క్లబ్ సభ్యులు వబిలిశెట్టి కనకరాజు, వేగిరాజు విశ్వనాథరాజు, నడింపల్లి మహేష్, నందమూరి రాజేష్,అరవ ప్రసాద్, పేరిచర్ల మూర్తిరాజు, గోపిశెట్టి మురళి కృష్ణ, బొండాడ కుమార్, మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులు అభినందించారు.

## భారత సైన్యానికి మద్దతుగా ఉండాలంటూ జయహెూ భారత్ ర్యాలీ

భీమవరం ప్రజాభూమి




పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతీ కారంగా భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడంతో భారత సైన్యానికి మద్దతుగా భీమవరం సిఎస్ఎన్ కళాశాల విద్యార్థులతో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జయహెూ భారత్ అంటూ నినాదంతో ర్యాలీ నిర్వహించారు. కళాశాల కార్యదర్శి డా చిడే సత్యనారయణ మాట్లాడుతూ పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలపై మెరుపుదాడులు చేసి విజయవంతమైన సైనికులకు సెల్యూట్ అని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్ కు కేంద్ర ప్రభుత్వం గట్టిగా బుద్ధి చెప్పిందన్నారు. సరిహద్దులో పోరాటం చేస్తున్న సైనికులకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా సకుమల్ల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి వడుపు గోపి, గెద్దం భాస్కరరావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నిషేధించి గుడ్డ సంచులను వినియోగించడం మనందరి బాధ్యత.

భీమవరం ప్రజా భూమి



ప్లాస్టిక్ ను నిషేధించి గుడ్డ సంచులను వినియోగించడం మనందరి బాధ్యత అని ఆర్టీసీ స్టేషన్ ఆఫీసర్ ఆంజనేయులు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు అన్నారు. భీమవరం పాత బస్టాండ్ లో భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్లాస్టిక్ సంచులు వద్దు .. గుడ్డ సంచులే ముద్దు అంటూ అవగాహన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి 70 గుడ్డ సంచులను ప్రయాణికులకు అందించారు. నిషేధ కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రయాణికులు ప్రజలు బయటికి వచ్చేటప్పుడు ఖచ్చితంగా ఒక గుడ్డ సంచిని తెచ్చుకోవాలని, ప్లాస్టిక్ సంచులకు స్వస్తి చెప్పాలని కోరుతున్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రయాణికులు రుద్రరాజు నాగ రత్నమాల, బాలేపల్లి సరోజినీ, కాటం దుర్గా పాల్గొన్నారు.

## జీవో నెంబర్ త్రీ కి చట్టబద్ధత కల్పించాలి

### ఏఎస్పీ నేత సోడే సీతారామయ్య

ప్రజాభూమి, వేలేరుపాడు



జీవో నెంబర్ త్రీ కి చట్టబద్ధత కల్పించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు సోడే సీతారామయ్య ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.మండలంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 03 గురించి రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారికి మద్దతు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ ,ఏజెన్సీ డీఎస్సీని తక్షిణమే ప్రకటించాలలన్నారు.పిసా కమిటీ సభ్యులకు బాధ్యతలు పగించాలన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇచ్చిన వారిని పునరావాసాలకుతరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వూకె ముత్యాలరావు, ఏఎస్పీ సభ్యులు సిహెచ్ రామకృష్ణ, కనితి లక్ష్మణ్, పైదా శేఖర్, పూనేం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న జీవనశైలి ఆహారపు అలవాట్లే క్యాన్సర్ కారకాలు : ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి




మారుతోన్న జీవన శైలి, ఆహారపు అలవాట్లే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కారకాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ సౌజన్యంతో ఆశ్రం ఆసుపత్రి ఆధ్వర్యంలో కార్పొరేషన్‌లో పనిచేస్తోన్న ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ క్యాంపును ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ప్రస్తుత తరుణంలో అత్యంత అవసరమన్నారు. ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించేందుకు అవసరమైన జీవన విధానాలను, ఆహారపు అలవాట్లను మెరుగుపర్చుకోవాలని హితవు పలికారు. ఇదేసమయంలో నిర్ధారణా పరీక్షలను కూడా క్రమం తప్పకుండా చేయించుకోవడం ద్వారా వ్యాధి తొలిదశలోనే గుర్తించగలిగితే నివారణకు ఆస్కారం పెరుగుతుందన్న ఆలోచనతోనే ఇలాంటి క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ కార్పొరేషన్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. దీనిలో భాగంగానే క్యాన్సర్ నిర్ధారణా పరీక్షల క్యాంపును నిర్వహించినట్లు చెప్పారు. ఆశ్రం ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హేమా నలిని, డాక్టర్ డివి సాయి షణ్ముఖ గౌతమ్, డాక్టర్ సుప్రియ స్పందన, డాక్టర్ హరిత బృందం వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిసనర్ ఎ. భానుప్రతాప్, డిప్యూటి మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవానీ, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, పలువురు కార్పొరేటర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## డిఎన్ఆర్ కళాశాల పి.జి పరీక్ష ఫలితాలు విడుదల

భీమవరం ప్రజా భూమి



స్థానిక దంతులూరి నారాయణరాజు కళాశాలలో సోమవారం పి.జి కోర్సెస్ రెండు, నాల్గవ సెమిస్టర్ ఫలితాలను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు గోకరాజు వెంకట నరసింహరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు), ఉప అధ్యక్షులు గోకరాజు పాండు రంగ రాజు విడుదల చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులను ప్రవేశపెట్టి నేటి టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్దులను తర్ఫీదు ఇచ్చి వారికి తగిన అర్హత కలిగిన ఉద్యోగాలు కల్పించానికి కృషిచేస్తున్నామన్నారు. తమ కళాశాల విద్యార్ధులను ఉత్తమ విద్యార్ధులుగా తయారు చేయడమే కాకుండా సమాజంపై భాధ్యత కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నాము అన్నారు. తమ కళాశాలలో చదివిన ప్రతి విద్యార్ధికి ఉద్యోగ సాదనకు కావలిసిన అన్ని రకాల సదుపాయాలను తమ కళాశాల యాజమాన్యం ఖర్చుకు వెనుకాడకుండా విద్యార్దులకు కల్పిస్తుందని అన్నారు. విద్యార్ధులకు నేటి టెక్నాలజీకి అనుగుణంగా క్రొత్త కోర్సులు ప్రవేశ పెట్టి తమ కళాశాల విద్యార్ధులకు అనేక రంగాలలో అభివృద్ధి సాదించుటకు అవకాశం కల్పిస్తున్నదని అన్నారు. అదే విధంగా ఈ విద్యా సంవత్సరం నుండి బి.యస్.సి నర్సింగ్, బి.సి.ఎ, బి.బి.ఎ కోర్సు లను కూడా ప్రారంభిస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.మోజెస్ మాట్లాడుతూ ఈ రోజు విడుదల చేసిన పి.జి పరీక్ష ఫలితాలలో నాల్గవ సెమిష్టర్ లో 500 మంది హాజరు కాగా 467 మంది ఉత్తీర్ణత( 93 శాతం) సాధించారు.ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ సభ్యులు ఎ.సురేంద్ర, పి.జి కోర్సెస్ ఇన్ చార్జ్ డా.ఎ.కృష్ణ మోహన్, వైస్ ప్రిన్సిపాల్స్ డా.కె.ఉష –రాణి, సి.హెచ్.జె.సోమరాజు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డి.శ్రీనివాస రాజు,అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వి. చంద్ర శేఖర్, కె.సంతోష్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్ధులను అభినందించారు.

## ఏజెన్సీలో చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య.


ప్రజాభూమి,బుట్టాయగూడెం.




ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేసి, గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. మండల కేంద్రంలోని సిపిఐ కూల్చివేత భవనం వద్ద ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి కుర్సం సూర్యచంద్రరావు అధ్యక్షతన సోమవారం సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఏజెన్సీలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వాలు మారిన ఏజెన్సీ ప్రాంత ప్రజల తలరాతలు మారడం లేదని విమర్శించారు. మారుమూల గిరిజన గ్రామాలకు వెళ్లాలంటే నేటికీ సరైన రోడ్డు వ్యవస్థ లేదని, గిరిజన సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఐటీడీఏ ఉన్నా అభివృద్ధి శూన్యమని అన్నారు. ఐటీడీఏ పరిధిలో అనేక సమస్యలు మూలుగుతున్న ఆ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంపై మండిపడ్డారు. దశాబ్దాల కాలంగా ఏజెన్సీలో భూ సమస్యలు ఉన్నప్పటికీ సంబంధిత రెవెన్యూ సిబ్బంది ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ఏళ్ల తరబడి మూలుగుతున్న సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం పక్కనపెట్టి కాలయాపన చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. ఇకనైనా నిద్రమత్తును వదిలి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి అధికారులు, నాయకులు చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి కారం దారయ్య, సిపిఐ నాయకులు బేతి కిషోర్, మడకం దుర్గారావు, తెల్లం మునీశ్వరరావు, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నాయకులు కురసం రామలక్ష్మి, బుద్ధుల ముత్యాలమ్మ, పాల్గొన్నారు.

## కె. ఆర్. పురం గిరిజన సహకార సంస్థ మేనేజర్ గా రాజయోగి నియామకం

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



కోట రామచంద్రపురం గిరిజన సహకార సంస్థ మేనేజర్ గా చెరుకూరి వెంకట రాజయోగి నియమితుల య్యారు. ప్రస్తుతం రాజయోగి కోట రామచంద్రపురం, జిసిసి సీనియర్ అకౌంటెంట్ గా పనిచేస్తున్నారు. ఈయనకు పదోన్నతి కల్పిస్తూ, జిసిసి మేనేజర్ ( ఎఫ్ ఏ సి) గా నియమిస్తూ, విశాఖపట్నం జిసిసి ప్రధాన కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడినట్లు జిసిసి అధికారులు తెలిపారు. జిసిసి మేనేజర్ గా పదోన్నతి పొందిన రాజయోగిని పలువురు అభినందించారు.

## డిమాండ్లు నెరవేరేవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తాం..

### ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా కృష్ణంరాజు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం



షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టంతో పాటు తమ డిమాండ్ల నెరవేరేవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా కృష్ణంరాజు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసిజాయింట్ యాక్షన్ పిలుపు మేరకు కె. ఆర్..పురం ఐటిడిఎ పరిదిలో బుట్టాయగూడెం తహసిల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 5వ రోజుకు చేరాయి. 5వ రోజు రిలే నిరాహార దీక్షలకు కూర్చున్న అచ్చుయ్య పాలెం పంచాయితీ సభ్యులు, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ సలహాదారు తెల్లం రాములు, జిల్లా అధ్యక్షుడు సరియం నాగేశ్వరరావు, అచ్చుయ్య పాలెం సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు, తెల్లం పోతురాజు, కెచ్చల చిన్నారెడ్డి, కురసం లక్ష్మి, , నడపల సోమరాజు, పి. భాగ్యలక్ష్మి లకు సంఘీభావం తెలిపారు.మెగా డి యస్ సి లో నోటిఫై చేసిన షెడ్యుల్ ప్రాంత పోస్టులకు విడిగా ఏజెన్సీ డి యస్ సి ప్రకటించాలని, లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కృష్ణంరాజు డిమాండ్ చేసారు. పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరియం రామ్మోహన్ మాట్లాడుతూ మెగా డీ ఎస్సీ లో స్థానిక ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. భారత ఆదివాసి పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు తెల్లం రవి ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన సలహా మండలిని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు

## ఘనంగా ఎమ్మెల్సీ అనంతబాబు పుట్టినరోజు వేడుకలు


ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని చిన్నమట్టపల్లి పంచాయతీ చింతరేగుపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ అనంత బాబు పుట్టినరోజు వేడుకలను సోమవారం వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతబాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ, ప్రియతమ నాయకుడు ఎమ్మెల్సీ అనంత బాబు చేసిన సేవలకు ప్రజలు కార్యకర్తలు ఎప్పటికీ గుర్తుండిపోయే నాయకులు ఎవరంటే మొట్టమొదటిగా ఈ జిల్లాలో గుర్తుండే నాయకుడు ఎమ్మెల్సీ బాబు అని, అందరికీ గుర్తున నాయకుడు అనంతబాబు ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని, నాయకులు కార్యకర్తలు వార్డ్ మెంబర్లు గ్రామస్తులు మహిళలు అభాగవంతుని కోరుకున్నారు. ఈకార్యక్రమం సర్పంచ్ పిట్ట రామారావు, కోటం జయరాజు, గుటాల ముత్యాలరావు, కోట్ల సాయిరాం, గుటాల నవీన్ కుమార్, గుటాల వెంకటేశ్వర్లు, సీతయ్య, కోటం రాజు, ముత్యాల అశోక్, గుటల నాగేశ్వరరావు, మడివి దుర్గారావు, కత్తి రాజులు, ఆకుల బులి రాజు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు పుచ్చలపల్లి సుందరయ్య

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య, ఇతను నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపారని, స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారనీ, ఆయన చిరస్మరణీయుడు అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, సీపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. దక్షిణ భారత దేశంలో సిపిఎం పార్టీ నిర్మాత అయిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని స్థానిక విఆర్ పురం రాజీవ్ గాంధీ సెంటర్లో ఉన్నటువంటి స్థూపం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు కుంజా నాగిరెడ్డి చేతుల మీదుగా జండా ఆవిష్కరించి నివాళులర్పించారు. అనంతరం రేకపల్లి పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసినటువంటి సభలో పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఆదర్శ కమ్యూనిస్టు పుచ్చలపల్లి సుందరయ్య అడుగుజాడల్లో నేటి యువతరం నడవాలని, ఆస్తులు ఉన్న అన్ని వదులుకొని పేద ప్రజలకు సేవ చేయాలని ఆలోచనకు బీజం వేసి తన జీవిత ప్రయాణం కొనసాగించారని ఆ మహనీయుని ఆశయాల సాధనకై కార్యకర్తలు అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు, ఎంపీపీ శ్రీమతి కారం లక్ష్మి, ఎంపీటీసీ పూనెం.ప్రదీప్ కుమార్, సర్పంచ్ కారం. బుచ్చమ్మ, వెట్టి.లక్ష్మి, మండల కమిటీ సభ్యులు పంకు సత్తిబాబు, కారం సుందరయ్య, వడ్లాది రమేష్ , కమ్మసిచ్చు సత్యనారాయణ, చీరపు తాతబాబు, పోడియం శ్రీరామ్మూర్తి, జల్లి,సత్యనారాయణ, పులి.బొజ్జి,కాంతారావు, రాజు, ప్రకాష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గంలో విద్యుత్ శాఖ పనితీరుపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు

### జై భీమ్రావ్ భారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబు

ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రత్తిపాడు నియోజవర్గంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ అధికారులు పై చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది జిల్లా కలెక్టర్ గారితో వీరబాబు మాట్లాడుతూ ఏలేశ్వరం మండలం. ప్రత్తిపాడు మండలం. శంఖవరం మండలం. రౌతులపూడి మండలలో అనధికారికంగా విద్యుత్ కోతలు వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు అలాగే గ్రామాల్లో కనబడని లైన్ మెన్ లు.. గ్రామాల్లో అనధికార లైన్మెన్ లదే రాజ్యం. ప్రభుత్వం లైన్ మాన్ లకు ఉద్యోగం ఇస్తే, లైన్మెన్లు వారి స్థానంలో అనధికారిక లైన్మెన్ లను నియమించుకుంటున్నారు... లైన్ ఇన్స్పెక్టర్ కనిపించరు... ఏఈలు పట్టించుకోవడం లేదు అన్నారు కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులను పిలిసి ఎందుకు కరెంటు తీస్తున్నారని అధికారులను హెచ్చరించారు కరెంటు సమస్య వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు. ఆ సమస్యను పరిష్కారం దిశగా చూపినందుకు కాకినాడ జిల్లా కలెక్టర్ కి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెప్పారు

## ప్రజాశక్తి విలేకరి ముమ్మిడి లక్ష్మన్ను కించపరుస్తూ ది గ్రేట్ చేస్తూ అవమానిస్తూ చేసిన ప్రకటనలపై వెంటనే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి....

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వ శేష బాబ్జి డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ప్రజాశక్తి విలేఖరి ముమ్మిడి లక్ష్మణ్ ను కించపరుస్తూ ఆయనను డీగ్రేడ్ చేస్తూ అవమానం చేస్తూ ఫేక్ ప్రకటనలు ఇచ్చిన వారిపై చర్య తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు, దువ్వ శేషబాబ్జి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మట్టి మాఫియా పై పోరాడుతున్న రైతులకు ముమ్మిడి లక్ష్మణ్ సంఘీభావం ప్రకటించాడు. అందుకు ప్రతి చర్యగా అతనిని కించపరుస్తూ దుష్ ప్రచారం చేస్తున్న వాళ్ళు మట్టి మాఫియాలే. ఆయన నకిలీ విలేకరి అని ప్రచారం చేస్తున్నారు. ఆయన ప్రజాశక్తిలో గత 20 ఏళ్లుగా సేవలందిస్తున్నారు. ఆయన నకిలీ విలేకరి కాదు, ప్రజాశక్తి విధానాలకు విలువలకు కట్టుబడి ఈ కాలమంతటా సేవలు అందించారు, అందిస్తూ ఉన్నారు. ఆయనపై ఎవరొ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఆయనను అరెస్టు చేసినట్లు ఫోటో షాప్ లో ఒక ఫేక్ పోస్టర్ తయారు చేశారు. పోలీసులు అరెస్టు చేయకుండానే, చేసారని తప్పుడు ప్రకటన ఇచ్చిన వారిపై చర్య తీసుకోవాలి. మట్టి మాఫియా కు నిజాయితీ ఉండి ఉంటే తమ పేరు, ఇంటి పేరు ఊరు తోటే ప్రకటన ఇచ్చి ఉండేవారు. మట్టి తవ్వకు పోవడానికి వ్యతిరేకంగా ఆ గ్రామ రైతులు ఉద్యమించారు. వారికి సూచనలు, సలహాలు లక్ష్మణ్ ఇచ్చారు, అందుకు లక్ష్మణ్ పై కక్ష గట్టారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరు. ఈవిషయం పై తాము పోలీస్ అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తున్నాము. మట్టి మాఫియా కు వ్యతిరేకంగా స్ట్రగల్ కొనసాగుతుందని, దువ్వ శేషబాబ్జి తెలియ చేశారు.

## కొండేపూడి శ్యాంబాబు మాదిగకు ఘన నివాళులర్పించిన మంద కృష్ణ మాదిగ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ





ఎమ్మార్పీఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల పూర్వ అధ్యక్షులు కొండేపూడి శ్యాంబాబు మాదిగ కి కాకినాడలో జరిగిన సంతాప సభలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉద్వేగ భరితంగా మాట్లాడుతూ అన్నారు . సోమవారం ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఉద్యమాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచే ప్రారంభమైందని మందకృష్ణ మాదిగ తెలిపారు అలాగే అనేక సవాళ్లను ఎదుర్కొని ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో శ్యాం బాబుది కీలక పాత్ర పోషించిందన్నారు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి వారి కుటుంబ సభ్యులు అందించిన సహకారం మరువలేనిదని తెలిపారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కమిషనర్ కేతన్ గార్గ్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ప్రజల నుంచి 27 అర్జీలు స్వీకరణ స్వీకరించామని రాజమహేంద్రవరం నగరపాలక కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ( పి జి ఆర్ ఎస్ ) అర్జీలకు గడువులోగా సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 27 అర్జీలు వచ్చాయి. వీటిలో రెవెన్యూకి సంబంధించి 3 అర్జీలు రాగా టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 5, ఇంజనీరింగ్ కి సంబంధించి 9, వార్డు సచివాలయాలకు సంబంధించి 8, పబ్లిక్ హెల్త్ కి సంబంధించి 1, మెప్మాకు సంబంధించి ఒకటి ఉన్నాయి. ఈ సందర్భంగా కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ.. రాష్ట ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కనుక అర్జీలకు ప్రణాళికబద్ధంగా సంబంధిత అధికారులు పరిష్కారం చూపాలన్నారు. క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి పారదర్శకంగా విచారణ జరిపి అర్జీదారుడు సంతృప్తి చెందేలా చూడాలన్నారు. ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జీరో స్థాయికి తీసుకురావాలని సూచించారు. సమర్పించిన అర్జీ పరిష్కారం కాలేదనే ఫిర్యాదు ఎక్కడా రాకూడదని.. ప్రజల నుండి స్వీకరించే ప్రతీ అర్జీకి సరైన ఎండార్స్ మెంట్ ఉండాలన్నారు.

## డివిజన్ లో ప్రజల ఎటు వంటి సమస్యలనైనా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం ఆర్డీవో రాణి సుస్మిత.

ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు



డివిజన్ లో ప్రజల ఎటు వంటి సమస్యలనైనా సత్వరమే పరి ష్కరించే విధంగా చర్యలు తీ సుకుంటామని కొవ్వూరు ఆర్డీ వో రాణి సుస్మిత అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ మీకోసం– పిజిఆర్ఎస్ ద్వారా సోమవారం పది అర్జీలు వచ్చాయని తెలిపారు. డివిజన్ అధికారు లు మీకోసం పిజిఆర్ఎస్ కార్య క్రమంలో తప్పనిసరిగా హాజ రయ్యి ప్రజల సమస్యలను తీర్చే విధంగా చర్యలు తీసు కోవాలని తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వ డం కోసం "1100 – మీకోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు మరియు నమోదైన మీ అర్జీ యొక్క స్థితిగతులు తెలుసుకో వచ్చునని తెలిపారు.

మీకోసంలో వచ్చిన అర్జీల వివ రాలు.

కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామానికి చెందిన బెల్లంకొండ శ్రీనివాస్ దొమ్మేరు గ్రామంలో 9వ వార్డులో డ్రైనేజీ నిర్మిం చాలని అర్జీ సమర్పించుకు న్నారు. తాళ్లపూడి మండలం తిరుగు డు మెట్ట గ్రామానికి చెందిన ఈడూరి వెంకట కృష్ణారావు, నా స్థలం సర్వే చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించుకు న్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తది తరులు పాల్గొన్నారు.

## అన్నవరంలో మినీ మహానాడును విజయవంతం:

**ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజవర్గ తీర్చిదిద్దుదాం**

**కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి కొండంత అండ..**

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ రాజా**

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం





అన్నవరంలో హరిహర రిస్టార్స్ అండ్ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో సోమవారం ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం అయిందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పార్టీ శ్రేణులకుఅన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికు ఎదిగిన తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకుందని అన్నారు. .నా భర్త స్వర్గీయ వరుపుల రాజా మహానాడు లాంటి కార్యక్రమాలని నిర్వహించి విజయవంతం చేయడంలో పెట్టింది పేరని,అదే ఒరవడిలో నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత జరిగే మొట్ట మొదటి మహానాడుని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చాన్నారు .అలాగే ఈనెల 22న కాకినాడలో జరగబోయే జిల్లా మహానాడుని,స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కడప జిల్లాలో ఈనెల 27,28,29 వ తేదీల్లో నిర్వహించబోయే రాష్ట్ర మహానాడుకి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తరలి వెళ్దామని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు . ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో పని చేస్తున్నానన్నారు . నియోజకవర్గంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నిటిని ఆధునికరించి చివరి రైతు వరకు నీటిని అందించే సదుద్దేశంతో అధికారులతోనూ ప్రభుత్వంతో తాను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నానన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు తనకు ఇప్పటివరకు ప్రతి విషయంలో సహాయం చేస్తూ సహకరిస్తున్నారని తాను ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ముఖ్యమైన మంత్రులతో తాను నియోజకవర్గ పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేస్తూ అభివృద్ధి బాటలో నడిపేందుకు కృషి చేస్తున్నారని ఇకముందు కూడా తనకు ఇంతకంటే ఎక్కువ సహాయ సహకారాలు కార్యకర్తలు నుండి నాయకుల వరకు అందించాలని కోరారు. తనకు కార్యకర్తల నుండి నియోజకవర్గ నాయకులు వరకు ఇప్పటివరకు ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించారని అలాగే తారు కూడా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి విషయంలో కార్యకర్తలకు అండగా ఉంటానని నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలతో సంబంధం లేకుండా అందరం కలిసికట్టుగా పనిచేసే ముందుకు వెళ్దామని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త మంచి క్రమశిక్షణతో నియోజకవర్గానికి తనకు మంచి పేరు ప్రతిష్టలు సమకూర్చాలని రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా కూటమి ప్రభుత్వం లో ఉన్న ప్రతి ఒక్కరూ తిరిగి అధికారాన్ని పొందేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా శివ,సిబిఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ల జగదీష్,మండల పార్టీ అధ్యక్షులు అమరాది వెంకటరావు,మూది నారాయణ స్వామి,సూతి బూరయ్య,బద్ది రామారావు,తమరాల సత్యనారాయణ, ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి,గంటిమల్ల రాజ్యలక్ష్మి, నాయకులు బొదిరెడ్డి గోపి,జ్యోతుల పెదబాబు,పర్వత సురేష్,బస్వా ప్రసాద్,బుద్ధ సూర్యప్రకాష్,బుద్ధ ఈశ్వరరావు,ఇళ్ల అప్పారావు,పంచాది వీరబాబు, యిటంశెట్టి సూర్యభాస్కర్,ముమ్మిడి సత్యనారాయణ, మెరపాల నర్సయ్య,కీర్తి సుభాష్,పలివెల శ్రీనివాస్, జిగాటాపు సూరిబాబు,దాకరపు కృష్ణ,రాజాల చిట్టిబాబు, పలివెల సతీష్,సమ్మిటి అమ్మిరాజు చెక్కపల్లి మందేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## ఖరీఫ్ రబీ కాలంలో 12వేల 400 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశాం :

### మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.



ఖరీఫ్, రబీ కాలంలో 12 వేల 400 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏలూరులో సోమవారం జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం అనంతరం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ పాత్రికేయులకు డిఆర్సి సమావేశంలో చర్చించిన అంశాలను పాత్రికేయుల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గతంలో కన్నా 8. 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అదనంగా కొనుగోలు చేశామని, రైతులకు 24 గంటలలోగా సొమ్ముని వారి ఖాతాలలో జమ చేశామన్నారు. గతంలో ఈ స్థాయిలో ధాన్యం కొనుగోలు జరగలేదని మంత్రి చెప్పారు. ఏలూరు జిల్లాలో రబీ కి సంబంధించి ఇప్పటికే, 2. 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి అయిందని, ఇప్పటివరకు 20 వేల 225 మంది రైతుల నుండి రూ. 575 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేయగా, అందులో ఇప్పటికే రూ. 486 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేశామన్నారు. తడిచిన ధాన్యం విషయంలో కొనుగోలు చేసేందుకు గౌర ముఖ్యమంత్రి ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. దయచేసి దళారులకు ధాన్యం అమ్మవద్దని రైతులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో మరింత పారదర్శకంగా జవాబుదారీతనంతో రాబోయే కాలం లో మంచి పరిపాలన ప్రజలకు అందించి ఏలూరు జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుతామని స్పష్టం చేశారు. ప్రజలతో మమేకమై ప్రజలకు జవాబు దారితనంతో అధికారులు పనిచేయాలని నిర్దేశించామన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా అడుగులు వేయాలని చెప్పడం జరిగిందన్నారు పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై సంబంధిత అధికారులు సకాలంలో బాధ్యతతో స్పందించాలని వాస్తవాలను స్పష్టంగా ప్రజలకు తెలియ చేయవలసిన అవసరం ఉందన్నారు సోమ వారం జరిగిన డిఆర్సి సమావేశంలో ఆరు ప్రధాన అంశాలపై అర్థవంతమైన చర్చి జరిగింద న్నారు ముందుగా వేసవికాలంలో రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ రంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు ఇరిగేషన్ సెక్టార్ను బలోపేతం చేయడంపై చర్చించామన్నారు ఏలూరు జిల్లాలో ఉన్న పలు కాలువలలో పూడుకతీత పనులు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు . కాలువలలో పూడికతీత పనులు బాగా జరిగితే దిగువ ప్రాంతం రైతులకు మేలు జరుగుతుందన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం లక్ష్యాలను జూన్ 15వ తేదీ లోపు పూర్తి చేయాలని నిర్దేశించడం జరిగిందన్నారు. ఐదు ఎకరాల లోపు రైతులు ఆయిల్ ఫాం కోకో పంటలు వేసేందుకు అవసరమైన పూర్తి సమాచారాన్ని అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పిల్లలను నమోదు చేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని నిర్దేశించడం జరిగిందన్నారు. ఇందుకు అంగన్వాడి పిల్లలు కూడా పాఠశాలలో చేర్చేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో గణనీయంగా విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని కనీసం 13వేల మంది విద్యార్థులను పాఠశాలల్లో నమోదు చేయాలని నిర్దేశించామన్నారు ఈ విషయంపై సోషల్ మీడియా ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాఎకొత్తగా వచ్చిన బదిలీలతో వైద్య సిబ్బంది నియామకం, ఇతర సౌకర్యాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే జిల్లా సమీక్ష కమిటీ సమావేశం నాటికి జిల్లాలో 25 శాతం కన్నా ఎక్కువ నిర్మాణం పనులు పూర్తయి అసంపూర్తిగా ఉన్న వివిధ ప్రభుత్వ భవనాల వివరాలు జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు .సమావేశంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జడ్పీ చైర్పర్సన్ గంటా పద్మశ్రీ, శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, డా. కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు.

## రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలి

### - ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల

ప్రజా భూమి పెద్దాపురం




రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణం, వెంకన్న బాబు గుడి సెంటర్ లో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా రైతాంగ, కార్మిక ,వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలు చేస్తున్నారన్నారు. రైతులు ఆరుగాలం చమటోడ్చి కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడి రాక నష్టాల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వలన ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు పొందుకోలేకపోతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేక వలసలు వెళ్ళిపోతున్నారని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏడాదికి 200 రోజులు పని కల్పించి రోజు కూలి 600 రూపాయలు చొప్పున ఇవ్వాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని, రైతుల పండించన పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి సంక్షేమ పథకాల అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లర్స్ సిండికేట్ గా ఏర్పడి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తమ వస్తా గతం గతం చేసుకుని చేసుకొని తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి,రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రైతు పండించిన ప్రజలకు డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతుల పంటలకు %౩%౦2 పై అదనంగా 50% కలుపుకొని మద్దతు ధర నిర్ణయించి చట్టం చేయాలని, కార్మికుల హక్కులను కాలరాస్తూ బానిసలుగా చేసే, నాలుగు లేబర్ కోడ్ ల ను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా ప్రజలు , ప్రజాస్వామ్యక వాదులు,కార్మికులు, కర్షకులు కులాలకు మతాలకు అధికంగా ఏకమై తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, నాయకులు డి. సురేష్, వెళ్లే సత్తిబాబు, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు కోట వీరబాబు, సుంకర శ్రీను, పెరుమల శ్రీను, బాబురావు, పిల్లి దుర్గాప్రసాద్ , కోట ఈశ్వరరావు, కొట్టేటి ప్రసాద్,తదితరులు నాయకత్వం వహించారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ప్రజా భూమి కాజులూరు

జులై 9న చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు కోరారు. తిప్పరాజుపాలెం, చేదువాడ, తర్లంపూడి, మంజేరు, కాజులూరు గ్రామాల్లో ఆయన పర్యటించారు. సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడీ, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం సిఎంఆర్ ద్వారా పూర్తిస్థాయిలో కొనుగోలు చేయని కారణంగా రైతులు కౌలురైతులు అయిన కాడికి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనికి తోడు అకాల వర్షాల వల్ల రంగు మారిందని, రైతులు తన ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోందని అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు పైన చెప్పే దానికి కింద క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు జరగడం లేదన్నారు.

# కూటమి ప్రభుత్వంతో విద్యాభివృద్ధి: మంత్రి కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ వారి డీఎస్సీ ట్రై మెథడ్స్ మెటీరియల్ ను లాంఛ్ మంత్రి కందులు దుర్గేష్ చేశారు.డీఎస్సీ అభ్యర్థులకు రాయితీపై మెటీరియల్ అందించాలని విషయ నిపుణులు బాలరాజుకు సూచించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో విద్యారంగ అభివృద్ధి జరుగుతోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్ లో తన ఛాంబర్ లో మంత్రి కందుల దుర్గేష్ తన చేతుల మీదుగా ఎంతో మందిని టీచర్లుగా తీర్చిదిద్దిన "ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్" వారి డీఎస్సీ ట్రై మెథడ్స్ మెటీరియల్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అకాడమీ పాఠ్యపుస్తకాల ఆధారంగా, ప్రస్తుత సిలబస్ ప్రకారం గణితం, విజ్ఞాన, సాంఘిక శాస్త్రం ట్రై మెథడ్స్ మెటీరియల్ ను రూపొందించిన విషయ నిపుణులు బాలరాజును మంత్రి దుర్గేష్ అభినందించారు. దీంతో పాటు 1500కు పైగా బిట్స్ కలిగిన బుక్ లెట్ సైతం ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నఅభ్యర్థుల్లో స్వీయ లోపాలు సవరించుకునే ప్రాక్టీస్ బిట్స్ తో పాటు గత పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నాపత్రాలతో ఉన్న మెటీరియల్ అభ్యర్థులకు ఉపకరిస్తుందని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం 16 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో ఎస్జీటీ అభ్యర్థులకు మేలు చేసేలా మెటీరియల్ రూపొందించారని ప్రశంసించారు. రాష్ట్ర విద్యార్థులకు రాయితీపై మెటీరియల్ అందించాలని, అదే విధంగా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న శిక్షణా తరగతుల్లో డీఎస్సీ అభ్యర్థులకు అవసరమైన మెలకువలు అందించాలని తెలిపారు. సమాజాభివృద్ధిలో విద్యారంగానిది కీలకపాత్ర అని మంత్రి దుర్గేష్ అన్నారు. కూటమి సర్కార్ తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలతో విద్యారంగానికి పునర్వైభవం వచ్చిందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ఉప్పునీటి ముంపు బారిన పడకుండా తమ సమస్యను పరిష్కరించాలి పేరూరు రైతులు వినతి

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం పేరూరు గ్రామానికి చెందిన రైతులు సార్వ మరియు దాల్వ పంట సమయంలో వరిచేలు సంబంధించిన కుమ్మరి కాలువపై ఉన్న లాకు పాడైపోవడం తో ఉప్పునీరు తమ చేలలోకి చేరి పంట తీవ్రంగా పాడవుతుందని సోమవారం కలెక్టర్ కార్యా లయంలో వినతి పత్రం అందజేసారు. ఉప్పు నీరు కారణంగా పంట నష్ట పోతున్నామని రైతులు ఆరోపిస్తు వినతి పత్రంలో పేర్కొన్నారు.. అధికారులు చొరవ చూపి దాదాపు 100 ఎకరాల వరిచేలను ఉప్పు నీరు ముంపునుండి కాపాడాలని రైతులు డిమాండ్ చేశారు. రానున్న పంట సీజన్లో ఆకుమడులు వేసేందుకు రైతులు భయపడుతున్నారని లాకులను వెంటనే మరమ్మతులు చేయించాలని. కుమ్మరి కాలవ. మేక కాలువ వంతేనా నుండి గంట వారి తూము వరకు మురుగు కాలు వా లోని గుర్రపు డెక్కను తొలగించాలని రైతులు కోరారు. ఈ సందర్భంగావెంకటరమణ మీడియాతో మాట్లాడుతూ గత ప్రభు త్వ హయాంలో ప్రజా ప్రతినిధుల వద్దకు చాలా సార్లు ఈ సమస్యపై తిరగటం జరిగిందని. కానీ సమస్య పరిష్కారం కాలేదని. నేడు అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు.

# కలెక్టర్ దృష్టికి హాసన్ బాధ గ్రామ పంచాయతీ విషయం

ప్రజాభూమి,రామచంద్రపురం.



అసలు బాధ గ్రామ పంచాయతీని గ్రేడు-2 గా పరిగణించాలని సర్పంచ్ సతీష్ రావు కోనసీమ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఏం మేరకు సోమవారండా! బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డా! ఆర్ మహేష్ కుమార్ ని కలిసి పంచాయితీల పునర్విభజనలో భాగంగా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ పంచాయతీని గ్రేడ్ 2 పంచాయితీగా పరిగణించాలని సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు కోరారు. ఈవిషయంపై ఇటీవల స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ని కలిసిన విషయాన్ని తెలియజేయడంతో పాటు ఒక వినతి పత్రం అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్గా తెలియజేసినట్లు సతీష్ గా తెలియజేశారు . అలాగే పంచాయతీలో నిర్వహించే కార్యక్రమాలు, అభివృద్ధి తదితర విషయాలను సైతం గ్రామ సమస్యలపై సర్పంచ్ సతీష్ రావు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

# మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**సిటీలోని ఈద్గా, ముస్లీం బరియల్ గ్రౌండు అభివృద్ధికి ప్రత్యేక కృషి**

**నూతన కమిటీలు ముస్లిం సోదరుల అభ్యున్నతికి పాటుపడాలనేది నా ఆకాంక్ష ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



మైనారిటీల సంక్షేమానికి... అభివృద్ధికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. సోమవారం తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ, రాజమండ్రి సిటీలో వక్ఫ్ ఆస్తులైన ఈద్గా, ముస్లీం బరియల్ గ్రౌండు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. వీటిని అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈద్గా, ముస్లిం బరియల్ గ్రౌండుకు అధికారికంగా మంచి కమిటీలను నియమించినట్లు తెలిపారు.ఆయా కమిటీలకు అల్ సమీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహ్మద్ అబ్దుల్లాతో కలిసి నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో నగరంలోని ముస్లిం బరియల్ గ్రౌండును పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. అక్కడ అధ్వానంగా అడవిలా తయారై ఉందన్నారు. రెహమత్ నగర్ షాదీఖానాకు శంకుస్థాపన చేసినా గత పాలనలోని ప్రజాప్రతినిధులు వాటిని పూర్తి చేయలేదని గాలికి వదిలేశారని ఆయన విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తి చేశామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఇప్పుడు ఈద్గా ఆవరణ, ముస్లీం బరియల్ గ్రౌండుకు నూతన కమిటీలు నియమించామని ఆ కమిటీల ఆధ్వర్యంలో ఇవి అభివృద్ధి కి కృషి చెయ్యడం జరుగతోందన్నారు ఈ కమిటీలు, కమిటీ సభ్యులు ముస్లీం సోదరుల అభ్యున్నతికి పాటుపడలని ఆకాంక్షించారు. రెహమత్ నగర్ షాదీఖానాకు నిధులు గతంలో తెలుగుదేశం హయంలో మంజూరై శంకుస్థాపన కూడా చేస్తే నిర్మాణం చేయకుండా గత పాలకులు గాలికి వదిలేశారని విచారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వ్యక్తం చేశారు. మసీదులు, షాదీఖానాల అభివృద్ధికి గతంలో శాంక్షన్ మళ్ళీ పొందడానికి తిరిగి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. ఆ జీవోలను తిరిగి బతికిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. మైనారీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టబడి ఉందని, నూతన కమిటీల నాయకులు వాటిని అభివృద్ధి చేయడంతో పాటు మైనారిటీల అభ్యున్నతికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. కమిటీల్లో నియమితులైన ముస్లీం నాయకులు అబ్దుల్లా, అస్లాం మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామన్నారు. ఈద్గా, ముస్లీం బరియల్ గ్రౌండు అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని చెప్పారు. తమను ఈ కమిటీల్లో నియమించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు కూటమి ప్రభుత్వానికి వారంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈద్గా కమిటీ కి అధ్యక్షుడు సయ్యద్ ఆదిల్ పాషా, ఉపాధ్యక్షుడు సయ్యద్ మహబూబ్ హుస్సేన్, కార్యదర్శి ఎండి ఆరీఫుద్దీన్ తదితరులు, బరియల్ గ్రౌండు కోసం అధ్యక్షుడిగాఎస్.కె. అమీర్ రాజా, ఉపాధ్యక్షుడు యం.డి నజీరుల్లా ఖురేషి, కార్యదర్శి సయ్యద్ మదీనా, తదితరులు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో బషీర్, మహబూబ్ జానీ, మహబూబ్ ఖాన్, ఖాన్ బాబు, అప్సరి, అహ్మదున్నీసా, జనసేన లిమ్రా బాషా, బషీర్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ సమస్యను విశ్లేషిస్తే పరిష్కారం లభిస్తుంది: జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



ప్రతి సమస్యను విశ్లేషిస్తేమెరుగైన పరిష్కారం లభిస్తుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవా రం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి, డ్వామా పిడి మధు సూదన్, సర్వ శిక్ష అభియాన్ ఏపీసి జి మమ్మీ, ఎస్ డి సి కృష్ణ మూర్తిలు అర్జీదారుల నుండి సుమారుగా 225 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ అర్జీల పరి ష్కారంలో జవాబుదారీ తనం తప్పనిసరన్నారు పిజిఆర్ఎస్ లో విభిన్న అర్జీలు ఇవ్వడం జరుగు తోందని,ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి మరింత పెంచేలా అధి కారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యం త ప్రాధాన్యతను ఇచ్చిం దని అధికారులు అంత కన్నా ఎక్కువ ప్రాధాన్యత నిచ్చి ఫిర్యాదుల పరిష్కా రాన్ని వేగవంతం చేయా లన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులు అర్థం చేసుకునిసమస్యను విశ్లేషించి పరిష్కా రాన్నిచూపించాలన్నారు. పరిష్కారం కాని సమస్యలు ఉంటే అర్జీదారునికి ఏ కారణం చేత సమస్యను పరిష్కారం చేయలేక పో తున్నామో అర్థమయ్యే లా వివరించాలన్నారు పిజిఆర్ఎస్ అర్జీలు పునరావృతం అయితే సంబంధిత అధికారులే పూర్తిగా బాధ్యత వహిం చాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదుదా రుల నుండి అర్జీలు స్వీకరించి వారితో స్వయంగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమ స్యలను సావధానంగా విని తెలుసుకుని పూర్తి స్థాయిలో పరిష్కరి స్తామని భరోసాను కల్పిం చాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్య క్రమానికి విచ్చేసిన ప్రతి అర్జీదారుడు పూర్తి స్థాయి లో సంతృప్తి చేందేలా సత్వర, శాశ్వత పరిష్మా రానికి చర్యలు చేపట్టాల ని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వికాస జిల్లా మేనేజర్ రమేష్ పాల్గొ న్నారు

# ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం గ్రామీణాభివృద్ధి కార్యక్రమం: జె సి టీ.నిశాంతి

ప్రజాభూమి అమలాపురం



కేంద్ర ప్రబుత్వం ప్రారంభించిన ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకంఒక గ్రామీణాభివృద్ధి కార్యక్రమమని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి అన్నారు. సోమవారం పిజిఆర్ఎస్ నుండి పథకం అమలు విధి విధానాలపై ఎంపీడీ వోలతో ఆన్లైన్లో సమీక్షించారు ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం షెడ్యూ ల్డ్ కులాల జనాభా 50% కంటే ఎక్కువ ఉన్న గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రవేశపెట్టబడిందన్నా రు.ఎంపిక చేసిన గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజల కనీస అవసరాలు పూర్తిగా తీర్చబడేలా ఈ పథకం ద్వారా సమగ్ర అభివృద్ధి కల్పిస్తారన్నారు. సంస్థాగత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటుగా సామాజిక ఆర్థిక అసమానతలను తగ్గించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమన్వయం చేయడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు భారత్ నిర్మాణ్, ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన, సర్వ శిక్షా అభియాన్, గ్రామీణ ఉపాధి హామీ చట్టం వంటి పథకాలను ఈ గ్రామాల్లో సమర్థవంతంగా అమలు చేస్తారన్నారు షెడ్యూల్డ్ కులాల జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను కోనసీమ జిల్లాలో 55 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు ఇప్పటివరకు 34 గ్రామాల కార్యాచరణ ప్రణాళికలు ఎంపీడీవోలు సమర్పించారని మిగిలిన గ్రామాలు అభివృద్ధి ప్రణా ళికలను రూపొందించి సమర్పించాలని ఆదే శించారు.గ్రామాల్లో త్రాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, రవాణా, విద్యుత్, గృహ నిర్మాణం వంటి ప్రాథమిక సదుపాయాలను మెరుగు పరచడంపై దృష్టి పెట్టాలన్నారుసామాజిక భద్రత, జీవనో పాధి నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక చేరిక డిజిటలైజేషన్ వంటి అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన షెడ్యూల్డ్ కులాల జనాభా ఎక్కువ గా ఉన్న గ్రామాల్లో సమగ్ర అభివృద్ధిని సాధించడానికి ఒక ముఖ్యమైన ప్రయత్నమని గ్రామాల్లోని ప్రజల జీవన ప్రమాణా లను మెరుగుపరచడానికి సామాజిక సమానత్వాన్ని ఈ సాధించడానికి ఈ ఆదర్శ గ్రామ పథకం ఉపకరిస్తుందన్నారు.

# పిజి ఆర్ఎస్ లో 274 అర్జీలు స్వీకరణ :కలెక్టర్ పి.ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రజా సమస్యల పరిష్కార వేదిక గా అందచేసిన అర్జిల విషయంలో ఫిర్యాదుదారుకు ఎండార్స్మెంట్లు అందడం లేదన్న ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని, ఈ విషయం పై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.

సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన పిజిఆర్ఎస్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, రెవెన్యూ అధికారి సీతారామమూర్తి, ఇతర అధికారులు అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ,రాష్ట్ర స్థాయిలో జరిగిన ఆడిట్ నివేదిక ప్రకారం 50 శాతం మంది ఫిర్యాదుదార్లకు ఎండార్స్మెంట్ చేరడం లేదన్న ఆరోపణలు వొస్తున్నాయని, ఇటువంటి ఫిర్యాదులు రాకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో , వివిధ విధాలుగా వస్తున్న అర్జీలను స్వీకరించడం, వాటికి ఎండార్స్మెంట్ తప్పక ఇవ్వాలని , సంబంధిత ఫిర్యాదుదారుకు చేరేలా శ్రద్ధ వహించాలని సూచించారు. ఫిర్యాదుల్లో రెవెన్యూ, సర్వే శాఖలకు చెందినవి అధికంగా ఉన్నాయని, తర్వాతి స్థానాల్లో పోలీస్,పంచాయతీ రాజ్, పురపాలక శాఖలు ఉన్నాయని తెలియజేశారు. అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేయాలని, తద్వారా ఫిర్యాదు పై సమగ్ర అవగాహన పొందవచ్చని సూచించారు. కొన్ని సమస్యలను ఎంపీడీవో, తహసిల్దార్ , ఎస్.హెచ్.ఓ తో కూడిన మండల స్థాయి కమిటీకి నివేదిస్తున్నట్లు తెలిపారు. పరిష్కారం చూపలేని అంశాలకు కారణాలు తెలపాలని లేకుంటే సీఎమ్ఓ నుంచి వీటిపై పదేపదే ఆదేశాలు వస్తూనే ఉంటాయని తెలియజేశారు.రెవెన్యూ 127 , పంచాయతీ రాజ్ 40 , పోలీసు 30 , వ్యవసాయ 16 లు ఇతర శాఖలు 73 అర్జీలు స్వీకరించడం జరిగింది. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను (ఆర్టిఫిషియల్ లింబ్) కలెక్టర్ పి.ప్రశాంతి అందజేశారు. జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సమకూర్చిన 25వేల రూపాయలు విలువైన ఈ కృత్రిమ అవయవాలను ముగ్గురు మహిళలు, ఒక పురుషునికి కలెక్టర్ చేతుల మీదుగా అందచేశారు. కలెక్టరేట్ లో వొచ్చిన కొన్ని అర్జీలు తాళ్లపూడి మండలం, వేగేశ్వరపురం గ్రామానికి చెందిన జి. సత్యనారాయణ అనే వ్యక్తి తాను వికలాంగుడని, తనకు సదరం సర్టిఫికేటు కలిగి ఉన్నాట్లు , తనకు ఎటువంటి జీవనాధారం లేక జీవించుచున్నందున పింఛను మంజూరు చేయవలసిందిగా కోరుచు అర్జీ చేసుకొని ఉన్నారు.కోరుకొండ మండలం, గరికపట్నం గ్రామానికి చెందిన ఓ. సూరీడు అనే మహిళ తన భర్త చనిపోయిన మరణ ధ్రువీకరణ పత్రం ఉన్నప్పటికీ తనకు సచివాలయం సిబ్బంది ఎన్నిసార్లు కోరినప్పటికీ పెన్షన్ మంజూరు చేయడం లేదని, తనకు న్యాయం చేసి సత్వరమే వృద్ధాప్య పించను మంజూరు చేయవలసిందిగా కోరుచు అర్జీ చేసుకొని ఉన్నారు.రాజమహేంద్రవరం డి. విజయ శివ కీర్తి అనే వికలాంగురాలు తన సోదరుడు విజయ వసంత కళ్యాణ్ కు ప్రభుత్వ ఉద్యోగం వచ్చినందున అందరికీ ఒకే రేషన్ కార్డు కలిగి ఉన్నందున తనకు రావాల్సిన వికలాంగుల పింఛను ఆగిపోయినదని ఫ్యామిలీ మ్యాపింగ్ లో తనను విడిగా గుర్తింపు ఇచ్చి పింఛను మంజూరు చేయవలసిందిగా కోరుతూ అర్జీ నందు పేర్కొన్నారు.కోరుకొండ మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కే. సత్యవతి అనే మహిళ తన భర్త చనిపోయి సంవత్సరం నర కాలం అయినప్పటికీ తనకు ప్రపంచ పంచెను మంజూరి కాలేదని పాలు ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నందున తక్షణమే వితంతు పెంచను మంజూరు చేయవలసినదిగా కోరుతూ అర్జీ చేసుకొని ఉన్నారు.రాజమహేంద్రవరం, హుకుంపేటకు చెందిన ఏ శ్రీనివాసరావు అనే వ్యక్తి హుకుంపేట గ్రామపంచాయతీ నందు అక్రమాలు జరుగుచున్నందున కమిటీ వేసి విచారించవలసిందిగా పలుమార్లు కోరినప్పటికీ చర్యలు తీసుకోలేదని తక్షణమే కమిటీ వేసి తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచు అర్జీ నందు పేర్కొన్నారు. సోమవారం పిజిఆర్ఎస్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఆర్వో టి సీతారామ మూర్తి, సిపివో ఎల్ అప్పల కొండ, డీఆర్డిఏ పిడి ఎన్ వి వి ఎస్ మూర్తి , ఇంచార్జీ డి ఎస్వో ఎమ్ ఆర్ ఆర్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# ఉద్యోగులు బదిలీ లు సక్రంగా జరి గేనా...

ప్రజాభూమి అమలాపురం

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం శ్రీ కారంచుట్టింది. ఒకే చోట అయిదు ఏళ్ళు పనిచేసిన ఉద్యోగులను బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించి వచ్చే నెల 2వతేదివరకు బదిలీల పరంపరం చేపట్టనుంది. కాగా ఎప్పటినుండో డివిజన్ జిల్లా పరిధులు దాటకుండా ఒకే మండలంలో ఆ గ్రామాన్నుండి ఈ గ్రామానికి ఈ మండలం నుండి ఆ మండలానికి ఆ డివిజిన్ నుండి ఈ డివిజన్ కు బదిలీలు చేయించుకుంటు జిల్లా దాటకుండా మండలాలు దాటకుండా డివిజన్ లోనేపనిచేస్తు రాజకీయనాయకుల కనుసందనలో పనిచేస్తు అక్రమార్జనతో అవినీతి రొచ్చులో కూరుకు పోయిన కొన్నిశాఖలకుచెందిన ఉద్యోగులు ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న సందాన ఏ పార్టీ అధికారంలోవుంటే ఆ పార్టీ నాయకుల చెంతజేరి వారికి వంతపాడుతు పనిచేసే కొందరు ఉద్యోగులు అధికార పార్టీ ఎమ్మెల్యే ల జిల్లా ఇన్చార్జీల లేఖలు కోసం పార్టీ నాయకులు చుట్టు ప్రదక్షిణలు మొదలపెట్టినట్లు తెలు స్తుంది. రెవెన్యూ శాఖలోను మైనింగ్ శాఖలో సబ్ రిజిస్టర్ కార్యాలయం మున్సిపల్ కార్యాలయం గ్రామ పంచాయితీ జిల్లాపరిషత్ కార్యాలయాల లో సిబ్బంది వేరే ప్రాంతాలకు వెళ్లకుండా యూనియన్ సంఘాలతో కలసి మూత్యు వల్ బదిలీల కోసం వెంపర్లాడుతున్నట్టు తెలుస్తుంది. కొందరైతే ఖర్చుకోసం వెనకాడటంలేదనేగుస గుసలువ్యాపిస్తున్నాయి. అంబెద్కర్ కోనసీమజిల్లాలో పాతుకుపోయిన రెవెన్యూ శాఖలోని ఉద్యోగులు జిల్లాదాటి వేరే జిల్లాకు కదలక పోవడంతో భూవివాదాల పరిష్కారాలు జరగక పోగా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఎన్ని అర్జీలు పెట్టినా తరాలు మారినా పరిష్కారానికి నోచు కొనక పోవడానికి గల కారణాలు పాతుకు పోయిన ఉద్యోగులే అనేది బాధితుల ఆరోపణలు. మట్టి ఇసుకు మాఫీయాలకు అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలవారికి అండగా వి ఆర్ ఓలు నిలబడడం భూములు ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకొనక పోవడం విధులు సక్రంగా నిర్వహించకపోవడం సంపాదనకు అక్రమదారులకే అండగా నిలవడం వంటి పరిస్టితులు నుండి బయట కు వెళ్లకుండా ఇక్కడిక్కడే పనిచేసుకుని ఆస్తులు కూడాబెట్టుకుంటు రాజకీయ నాయకుల కనుసందనలో పనిచేస్తురాజకీయ పైరవీలు సాగిస్తున్నారు.మామిడికుదురు మండలంలో ఎప్పటినుండో పరిష్కారం కాని భూవివాదాలు కో కొల్లంగా ఉన్నట్టు ఇటీవల ఎమ్మెల్యే చేపట్టిన ప్రజాసమస్యల వేధికలో బహిర్గతమయ్యాయి. ఇన్చార్జిలు పనిచేయడం తో సమస్యపరిష్కారం కావడంలేదనేది బాధితుల ఆరోపణ. గతంలో పనిచేసిన వారి తప్పులు సరిదిద్ద డంలో ఫ్పుర్తి చర్యలు గైకొనే అధికారి కూడా లేకపోవడం ఇదే పరిస్థితి చాలామండలాల్లో కొనసాగుతుంది ఈ నేధ్యంలో బదిలీలు సక్రంగా జరిగితే భూవివాదాల పరిష్కారం తో పాటు కూటమి ప్రభుత్వ లక్ష్యం నెరవేరగలదనే బావించవచ్చు. మామిడికుదురు అల్లవరం అమలా పురం అయినవిల్లి కొత్తపేట గన్నవరం రాజోలు ముమ్మిడి వరం కాట్రేను కోన మండలాల పాతుకు పోయిన వారినందరిని వేరే జిల్లాలకు సక్రంగా బదిలీ చేస్తే కూటమి ప్రభుత్వం చేపట్టే ప్రక్షాళన సక్రంగా కొనసాగ గలదని విశ్వశించ వచ్చు.

# ఆలయ అభివృద్ధికి ఆదిరెడ్డి రూ. 26 వేలు విరాళం

ప్రజాభూమి,రాజమహేంద్రవరం సిటీ :



స్థానిక 50వ డివిజన్ చౌడేశ్వరినగర్లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున విరాళం అందజేశారు. ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ పున ప్రతిష్ట ఈరోజు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అలాగే అక్కడ నిర్వహించిన యజ్ఞ యాగాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ. 26 వేల రూపాయలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు ఆయన వెంట ఉన్నారు.

## బీటెక్ రవిని కలిసిన యురేనియం ప్రాంత గ్రామ ప్రజలు

ప్రజాభూమి, వేముల



మండలం లోని తుమ్మలపల్లి యురేనియం ప్రాజక్ట్ సంబంధించిన టైయిల్ పాండ్ వల్ల జరిగే అనర్థాల గురించి ,యురేనియం ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)ని కలిసి వివరించారు ,ఈ టెలింగ్ పాండ్ వల్ల ,పచ్చని పంటలు పూర్తి స్థాయిలో దెబ్బతింటున్నావి. అలాగే నీరు కలుషితమై త్రాగునీరు, సాగు నీరు పూర్తి స్థాయిలో కలుషితమైతున్నాయిని అని నష్టపరిహారం ఇవ్వాలని,మా భూములు కూడా తీసుకోని మాకు ఉద్యోగవాకాశాలు కల్పించాలని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి చుట్టు పక్కల గ్రామంలోని ప్రజలను కాపాడవలసిందిగా బీటెక్ రవిని యురేనియం ప్రాంత గ్రామ ప్రజలు కోరారు. యురేనియం ప్రాంత గ్రామ ప్రజల కోరిక మేరకు రేపు ఉదయం టైలింగ్ పాండ్ ను అధికారులతో కలిసి పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను అని మీకు తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇవ్వడం జరిగింది.

## నామకరణ మహోత్సవ వేడుకల్లో వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కొత్త రవికుమార్ కుమారుడు కొత్త బాలాజీ కుమార్తె నామకరణ మహోత్సవ వేడుకలు సోమవారం వాసవి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెం దుల మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, భూమయ్య గారి పల్లె జడ్పిటిసి బయపు రెడ్డి,వెంగమని లు హాజరై కొత్త రవి మనవరాలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్యులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర నివేదికతో సర్వసభ్య సమావేశం కి రావాలి: ఎంపీపీ చల్లా గంగాదేవి

ప్రజాభూమి, వేముల



మండలంలో నేడు జరిగే మండల సర్వసభ్య సమావేశం కు మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రతిఒక్కరూ తప్పకుండా సమగ్ర నివేదికతో సమావేశం కి రావాలి అని , మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి ,వైఎస్ఆర్సిపి మండలం నాయకులు వెంకట నారాయణ అన్నారు.సోమవారం ఉదయం ఎంపీపీ చల్లా గంగాదేవి , మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 21వ తారీకు అనగా నేడు బుధవారం ఉదయం 10:30 నిమిషములకు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనం నందు జరుగును అని ,కావున మండల సాధారణ సర్వసభ్య సమావేశం కు సభ్యులందరూ హాజరుకావాలని మండలం లోని అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికతో సమావేశం కు రావాలి అని పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం కి జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు మరియు ఎంపీటీసీలు కో ఆప్షన్ సభ్యులు వీలు కలుగజేసుకుని తప్పక హాజరు కావాలన్నారు.ఆయా శాఖల అధికారులు తప్పకుండా సమగ్ర నివేదిక తో సమావేశం కి ,సమయ పాలన పాటించి రావాలన్నారు.మధ్యాహ్నం భోజనం అనంతరం సమావేశం ముగుస్తుంది అని వారు అన్నారు.

## ఆధార్ నమోదు కోసం ప్రజల పడి కాపులు

### అవస్థలు పడుతున్న చిన్నపిల్లల తల్లులు

ప్రజాభూమి ముద్దనూరు



స్థానిక మేజర్ పంచాయతీలో సచివాలయం 2 లో జరుగుతున్న ఆధార్ నమోదు కోసం ప్రజలు పడిగాపులు కాస్తున్నారు. వారంలో మూడు రోజులు మాత్రమే ఆధార్ నమోదు జరుగుతుండడంతో చుట్టుపక్కల గ్రామాల నుండి వస్తున్న ప్రజలు రోజు తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. మేజర్ పంచాయతీలోని సచివాలయం టు డిజిటల్ ఆపరేటర్ ఆధార్ నమోదు చేసేందుకు ఎంపికైంది. అయితే ఈమె అనివార్య కారణాల వల్ల సెలవు పై వెళ్లిపోవడంతో ఉప్పలూరు కు చెందిన డిజిటల్ ఆపరేటర్ను మండల అధికారులు ఎంపిక చేసి ఆధార్ నమోదు కార్యక్రమానికి నియమించారు. అయితే ఈయన ఉప్పలూరు సచివాలయం డిజిటల్ ఆపరేటర్ కాబట్టి మూడు రోజులు తన సచివాలయంలో విధులు నిర్వహిస్తూ మిగతా మూడు రోజులు కార్యక్రమానికి హాజరవుతారు. మూడు రోజులు ఆయన ఎంత స్పీడ్ గా నమోదు చేసిన సర్వర్, విద కారణాలవల్ల ఆలస్యం అవుతుండడంతో చుట్టుపక్కల గ్రామాల నుండి చిన్న పిల్లల ను తీసుకుని వచ్చిన తల్లులు నానా యాతన పడుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని మరొక డిజిటల్ ఆపరేటర్ ఏర్పాటు చేయాలని, అలా కాకపోతే ఆరు రోజులు ఆధార్ ఫీడింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయాలని ప్రజలు అధికారం కోరుతున్నారు.

## ప్రజా సంక్షేమాన్నిమరిచిన కూటమి ప్రభుత్వం

### పులివెందుల మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి



ప్రజాభూమి పులివెందుల

రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు నమ్మి ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు వేశారని పులివెందుల మండలం అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వం మరిచిందన్నారు.ఉచిత బస్సు ప్రయాణం కోసంమహిళలు ఎదురుచూపులు చూస్తున్నారన్నారు.మేఘ డీఎస్సీ కోసం నిరుద్యోగులు ఎదురుచూపులు చూస్తున్నారన్నారు. నిరు ద్యోగ యువత20లక్షల ఉద్యోగాల కోసంఎదురుచూస్తున్నారు. నెలకు 1500వందల రూపాయలు వస్తాయని మహిళలు ఎదురుచూపులు చూస్తున్నారన్నారు. నెలకు 3000 వేలరూపాయలువస్తాదని నిరుద్యో గులు ఎదురుచూపులు చూస్తున్నారన్నారు. ప్రతి పేదవాడికి రెండు సెంట్లు ఇంటి స్థలం ఎదురు చూపులు చూస్తున్నారు అన్నారు.ప్రజలు పనులు దొరకక పస్తులు ఉండే కాలం ఏర్పడుతుంది అన్నారు. రైతులకు ఇచ్చిన హామీ 20,000 వేల రూపాయలు పథకం అమలు చేయలేదు అన్నారు. రాష్ట్రంలో పనులు లేక చాలామంది ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారన్నారు.

## భూ కబ్జాలోఎవరికేం తగ్గరు లోక్ తంత్రిక జనతా దళ్ రాష్ట్ర అధ్యక్షుడు బూరగ రత్నం

ప్రజాభూమి పోరుమామిళ్ళ :



బద్వేలు నియోజకవర్గంలో వేలఎక రాల దళితులు, బలహీన వర్గాలకు చెందిన భూమి, ప్రభుత్వ భూమిని కబ్జాచేయడంలో వైస్సార్సీపి కి కూటమి ప్రభుత్వ నేతలు తగ్గేదే లేదన్నట్లుగా ప్రవర్తిస్తున్నారని తక్షణమే స్వాధీనం చేసుకొని పేదలకు పంచి పెట్టాలని లోక్ తంత్రిక జనతా దళ్ రాష్ట్ర అధ్యక్షుడు బూరగ రత్నం డిమాండ్ చేశారు. కడప జిల్లా పోరుమామిళ్ళ పట్టణంలో వారు మీడియా సమా వేశంలో మాట్లాడుతూ బద్వేలు, పోరుమామిళ్ళ మండలాలలో నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులను పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. కాశినాయన మండలంలో దాదాపు రెండు వేల ఎకరాల భూమిని వైస్సార్సీపి నాయకులు ఆక్రమించి హైదరాబాద్, రాయచూరు, విజయ వాడ, రాజ మండ్రి, తెలంగాణ, గుంటూరు, తాడిపత్రి, బెంగుళూరు తదితర ప్రాంతాల కు చెందిన రాజకీయ నాయకులు, భూస్వా ములు నకిలీ పట్టాదారు పాసు బుక్కులు, పత్రాలతో ప్రభుత్వ భూములను బహిరంగంగా ఆక్రమిస్తే మీకేమీ మేము తక్కువాఅన్నట్లు ప్రస్తుత కూటమి ప్రభుత్వ నేతలు, నాయకులు యథేచ్ఛగా ఆక్రమించి, స్థానికులకు సెంటు భూమి దక్కనీయకుండా చేశారన్నారు. వీటన్నిటిపై కూటమి ప్రభుత్వం సమగ్ర విచారణ చేసి ఆక్రమణ దారుల నుండి భూములను స్వాధీనం చేసుకొని తక్షణమే వాటిని పేద, బడుగు, బలహీన వర్గాల ఒక్కోకుటుం బానికి రెండు ఎకరాల భూమిని పంపిణీ చేయాలన్నారు. కాశీనాయన మండలం జ్యోతి క్షేత్రంలో అన్నదాన సత్రాలు, భవనాలు పడగొట్టి పాపం చేశారన్నారు. బద్వేలు నియోజవర్గంలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలంటూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. పంటలు పండించే రైతుకుభూమి, ధర, నీరు, ఎరువు, మందులు అందించని పార్టీలను చేయిచేయి కలిపి ఓడిద్దామని పిలుపు నిచ్చారు.

## తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన మహిళ ఓబినేని సుబ్బమ్మ

### సిద్ధవటం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట బిసి వర్గానికి చెందిన తెలుగుదేశం రాష్ట్ర మహిళా కార్యదర్శి మాజీ ఎంపీటీసీ ఓబినేని సుబ్బమ్మకు సిద్ధవటం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కడపలో మహానాడు ఏర్పాట్లను పరిశీలించినకు వచ్చిన మంత్రులకు ఒంటిమిట్ట కు చెందిన తెదేపా సీనియర్ నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య ఇతర టిడిపి ముఖ్య నాయకులు మహిళలు కలిసి వినతిపత్రం అందజేశారు తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం దశాబ్దాలుగా పనిచేసిన బీసీ మహిళ అయినా ఓబినేని సుబ్బమ్మ అనే నాకు మార్కెట్ కమిటీ చైర్మన్గా అవకాశం కల్పించాలని మంత్రులను కలిసి వినతి పత్రం అందజేశారు మంత్రులు దీనిపై సాను కూలంగా స్పందించారు. సీనియర్ టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ (టీడీపీ) అభివృద్ధి కోసం నిరంతరంగా శ్రమించిన మహిళా నాయకురాలికి న్యాయం చేయాలని టిడిపి పార్టీ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి. తాను పల్లెల్లో నుంచి ప్రజలతో నిత్యం మమేకమై పార్టీ విధానాలను ప్రజలమధ్యకు తీసుకెళ్లి, ఎన్నో విజయాల్లో ముఖ్యపాత్ర పోషించిన బీసీ మహిళ నాయకురాలు ఓబినేని సుబ్బమ్మ అని అన్నారు ఇప్పుడు గుర్తింపు రావాల్సిన సమయం వచ్చిందని నేతలు పేర్కొంటున్నారు.ఓబినేని సుబ్బమ్మ గత 15, ఏళ్లుగా పార్టీ కార్యక్రమాలలో భాగస్వామిగా ఉంటూ, పార్టీకి బలమైన ఓటు బ్యాంకును సమీకరించడంలో కీలక పాత్ర పోషించారు. ఆమె నిబద్ధత, ప్రజలలో నమ్మకం, పార్టీపై అంకితభావం టీడీపీ శ్రేణులకు స్ఫూర్తిదాయకంగా మారాయి.ఈ నేపథ్యంలో, ఓబినేని సుబ్బమ్మకు సిద్ధవటం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఈ పదవి ద్వారా ఆమె సేవలకు గౌరవం కలిగించడంతో పాటు, మార్కెట్ పరిపాలనలో సమర్థతను తీసుకురావచ్చని పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు. పార్టీ అధిష్ఠానం ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలని, నిబద్ధత గల నాయకులకు గుర్తింపు ఇస్తూ సంస్థాగతంగా పార్టీని మరింత బలపరచాలని ఒంటిమిట్ట, సిద్ధవటం మండల నాయకులు,కార్యకర్తలు కోరుతున్నారు.

## కడప వైపు రాష్ట్రమంతా తొంగి చూసేలా మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### నియోజకవర్గం లోని ప్రతి మండలానికి ఒక పరిశ్రమ

### మిని మహానాడు కార్యక్రమంలో బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల





ఈనెల 27, 28 ,29, తేదీలలో కడపలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని రాష్ట్రమంతా కడప వైపు చూసేలా విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి ( బీటెక్ రవి) అన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో పులివెందుల నియోజకవర్గ టిడిపి నాయకులతో కార్యకర్తలతో మిని మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి కడపలో మహానాడు ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి అని ఆయన తెలిపారు. ఆనాడు మహానేత నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారు లకు రెండు రూపాయలకే కిలో బియ్యం, దానితో పాటు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనత నందమూరి తారక రామారావు కే దక్కుతుందన్నారు. ఆయన బాటలోనే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. పులివెందుల నియోజకవర్గం లోని అన్ని మండ లాలలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చెయ్యాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.అలాగే నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులతో పాటు మండలానికి ఒక పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. కష్టపడే పని చేసే కార్యకర్తలను పార్టీ గుర్తించి పదవులను అలంకరిస్తుందని ఆయన తెలిపారు. మహానాడు కార్యక్రమాన్ని ఒక ఛాలెంజ్ గా తీసుకొని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.27, 28, 29, జరగబోయే మహానాడు కార్యక్రమంలో మన ప్రియతమ నాయకుడు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మూడు రోజులపాటు ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథ రెడ్డి, భరత్ రెడ్డి, రవితేజ రెడ్డి, వెంకట రామిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి,పార్థసారధి రెడ్డి, విశ్వనాథ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుందరయ్యను ఆదర్శంగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ చేపట్టాలి: సిపిఎం

ప్రజాభూమి ఒంటిమిట్ట:



స్వాతంత్ర సమరయోధులు కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య వీర తెలంగాణ సాయుధ పోరాటం లో దున్నేవారికి భూమి అనే నినాదంతో లక్ష ఎకరాలు పంపిణీ చేశారు ఆయన పోరాట స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కోనేటి నర్సయ్య డిమాండ్ చేశారుసోమవారం ఉదయం ఒంటిమిట్ట మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కోనేటి నర్సయ్య మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు దక్షిణ భారతదేశం కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు పార్లమెంటు ఉత్తమ ప్రతిపక్ష నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య దళితులు అట్టడుగు వర్గాల కోసం వ్యవసాయ కూలి రేట్ల కోసం కుల వివక్ష నిర్మూలన కోసం పోరాడారన్నారు రైతులకు గిట్టుబాటు ధర కోసం ప్రాజెక్టుల కోసం విశాలాంధ్రలో ప్రజారాజ్యం నిర్మించాలని రాష్ట్రవ్యాప్తంగా శ్రామిక కార్మిక వర్గాన్ని నాయకత్వం వహించి ఉద్యమాలు చేపట్టారన్నారు వెనుకబడి జిల్లాలో ప్రాంతీయ మండలి పరిశ్రమలకు నిధులు కేటాయించి ప్రాజెక్టులు నిర్మించాలని డిమాండ్ చేశారు ఆనాడే కడప స్టీల్ ప్లాంటు నిర్మించాలని పాలకవర్గాల దృష్టికి పార్లమెంట్ దృష్టికి తీసుకొచ్చారన్నారు తెనాలిలో చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా భూ పోరాటాలకు నాయకత్వం వహించి పేదలకు దాదాపు 25వేల ఎకరాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా భూ పోరాట యోధులు వీర మరణం చెందారు

కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారించడానికి భూ పంపిణీ అమలు చేయడం ద్వారా పేదలు కొనుగోలు శక్తి పెరుగుతుంది విద్య వైద్య సామాజికంగా ఆర్థికంగా నిలదుకోగలుగుతారన్నారు పుచ్చలపల్లి సుందరయ్య 1934లో వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘాన్ని నిర్మించారు కూలీలకు కేంద్ర ప్రభుత్వం వారం వారం పనిచేసిన డబ్బులు చెల్లించకుండా నెలల తరబడి ఉద్దేశపూర్వకంగా బకాయిలను విడుదల చేస్తున్నది వ్యవసాయ కార్మికులు 200 రోజులు పనులు కల్పించాలని నేటి ధరలు కనుగొనంగా 600 రూపాయలు కూలి ఇవ్వాలని రేపు 20వ తారీకు అన్ని మండల కార్యాలయాల నిరసన తెలపాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ హరిబాబు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సుబ్బరాయుడు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు

## భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగా ర్యాలీ

### భారత సైనికుల పరాక్రమాన్ని ప్రపంచ దేశాలకు చూపించిన ఆపరేషన్ సింధూర్

### భారత్ మాతాకీ జై నినాదాలతో మార్మోగిన పులివెందుల

ప్రజాభూమి, పులివెందుల





పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టినఆపరేషన్ సింధూర్ ద్వారా దేశ సత్తా చాటిన త్రివిధ దళాలకు మద్దతుగా కూటమి పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో కూటమి నాయకులు, హిందూ జేఏసీ సభ్యులు, మాజీ సైనికులు, వ్యాపారస్తులు ముస్లిం మైనారిటీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద నుంచి ప్రారంభ మైన ఈ ర్యాలీ జాతీయ జెండాలు చేతపట్టి పూలంగళ్ల వరకు నిర్వహించారు. భారత్ మాతాకీ జై నినాదాలతో పులివెందుల మార్మోగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి( బీటెక్ రవి ),వంగల శశి భూషణ్ రెడ్డి, పార్థసారధి రెడ్డిలు మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దెబ్బకు పాకిస్తాన్ తోకముడిచిందన్నారు. భారత జవాన్లు కేవలం సరిహద్దుల వద్దే కాదు, దేశం గర్వించదగిన స్ఫూర్తిగా నిలిచారన్నారు. వారి త్యాగాలను మరవకూడదు అన్నారు. వీర సైనికులు ఉన్నంతవరకు 144 కోట్ల భారతీయుల ఎడమ కాలి గోరు కూడా పాకిస్తానీయులు పీకలే రన్నారు. ఇప్పటికైనా పాకిస్తాన్ ఉగ్రవాదులను ఆపకపోతే ప్రతి భారతీయుడు ఒక సైనికుడై పాకిస్తాన్ ను తరిమికొడతామని హెచ్చరించారు. అలాగే పులివెందులలో తిరంగా ర్యాలీకి జాతీయ వాదంతో ప్రతి ఒక్కరు తరలిరావడం ఆనందకరం ఉన్నారు. గతంలో సైనిక్ సమైక్య ఆంధ్ర ఉద్యమం కోసం అన్ని పార్టీలు కలుపుకొని పోరాటం చేశామని వారు గుర్తు చేశారు. ఈ ర్యాలీలో చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల వేశాదరణ పలువురుని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## సింధూర్ ఆపరేషన్ నేపథ్యంలో ఘనంగా తిరంగ్ ర్యాలీ

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురంలో సింధూర్ ఆపరేషన్ విజయవంతమైన నేపథ్యంలో పట్టణంలో జాతీయ గౌరవాన్ని చాటుతూ తిరంగ్ ర్యాలీని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ మార్కాపురం నాలుగు మాడ వీధుల మధ్య జాతీయ జెండాలతో,దేశభక్తి నినాదాలతో గర్జించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుత. "దేశ రక్షణ కోసం మన సైన్యం నిర్వహించిన సింధూర్ ఆపరేషన్ దేశ గర్వకారణం. ఈ విజయం ప్రతి భారతీయునికి స్ఫూర్తిదాయకం. దేశానికి సేవ చేయాలన్న తపన ప్రతి యువతలో ఉండాలి" అని అన్నారు ఈ కార్యక్రమంలో పివి కృష్ణారావు శాసన సరోజిని మధ్యాల లక్ష్మి ఆంజనేయులు పలువురు ఓటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అ ఓ ప వారి సహకారంతో పేదలకు చీరలు, పంచెలు పంపిణీ

ప్రజాభూమి మార్కాపురం



ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్అసోసియేషన్ ఆ ఓ పావారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య పేదలకు చీరలు మరియు పంచెల పంపిణీ కార్యక్రమం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు జరిగినది. అవోపా ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయటం జరిగింది. అదేవిధంగా దయాల్బాగ్ వారి సహకారంతో 10 మంది పురుషులకు పంచలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగాకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రెసిడెంట్ చీదెళ్ళ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య పేదలకు సహాయం చేయడమే కాకుండా టెన్త్ క్లాసులో మెరిట్ విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా ఆర్యవైశ్యులకే కాకుండా సమాజంలో అందరికీ ఉపయోగపడే విధంగా మీ చెన్నకేశవ స్వామి తిరుణాల సందర్భంగా ప్రతి సంవత్సరం 1000 మందికి పైగా భోజనం కార్యక్రమాలు, రథసప్తమి రోజు అల్పాహారం కార్యక్రమాలు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు మరియు గాంధీ జయంతిని పురస్కరించుకుని మూడు మండలాల పరిధిలో వ్యాసరచన పోటీలు ఏర్పాటుచేసి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పెరుమళ్ళ కోటి మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ వి సుబ్బారావు, స్టేట్ నెంబర్ దేవి శెట్టి రామ శేఖర్, సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు మరియు ఈసీ నెంబర్లు నాగేశ్వరరావు, కేశవరావు, లక్ష్మీనారాయణ, చలమయ్య, రామకృష్ణ, వెన్న వెంకట సుబ్బారావు మరియు కోటేశ్వరరావు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేశారు.

## ముని కృష్ణారెడ్డిని పరామర్శించిన హర్షిత్ రెడ్డి

ప్రజా భూమి, రామచంద్రపురం



రామచంద్రా పురం మండలం లోని సి. రామాపురం పంచాయతీ నందు వైఎస్ఆర్ సీపీ పార్టీ నాయకుడు ముని కృష్ణారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. తన కుడికాలి మోకాలుకు ఆపరేషన్ జరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ద్వితీయ కుమారుడు, వైఎస్ఆర్‌సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సోమవారం పరామర్శించారు. మునిక్రిష్ణారెడ్డి ఇంటికి వెళ్లి ఆయన యోగ క్షేమాలు తెలుసుకుని, ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనకు సమాచారం ఇవ్వాలని సూచిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వెళ్లి పరామర్శించిన వారిలో పలువురు పార్టీ నేతలు, స్థానికులు వున్నారు.

## సింధూర్ ఆపరేషన్ విజయవంతం :కూటమి నాయకులతో భారీ ర్యాలీ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని నాలుగు మాడవీధులో సింధూర్ ఆపరేషన్ విజయవంతమైన నేపథ్యంలో పట్టణంలో జాతీయ గౌరవాన్ని చాటుతూ తిరంగ్ ర్యాలీని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ మార్కాపురం నాలుగు మాడ వీధుల మధ్య జాతీయ జెండాలతో,దేశభక్తి నినాదాలతో గర్జించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుత. "దేశ రక్షణ కోసం మన సైన్యం నిర్వహించిన సింధూర్ ఆపరేషన్ దేశ గర్వకారణం. ఈ విజయం ప్రతి భారతీయునికి స్ఫూర్తిదాయకం. దేశానికి సేవ చేయాలన్న తపన ప్రతి యువతలో ఉండాలి" అని అన్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు

## దళిత వాడల అభివృద్ధి కూటమితోనే సాధ్యం: ఎమ్మెల్యే చిన్న రాజప్ప

ప్రజా భూమి సామర్లకోట,



గ్రామాల్లో వెనుకబడిన దళిత వాడల అభివృద్ధి ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం కావాలని రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు ) లు పిలుపునిచ్చారు. ఆదివారం సామర్లకోట మండలం గుంటూరు శివారు వల్లూరు గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే చినరాజప్ప డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలిత 20 లక్షల రూపాయలు ఉపాధి నిధులతో నిర్మించిన రోడ్లు డ్రైన్లను వారు ప్రారంభించారు. అలాగే మరో 25 లక్షల రూపాయలు ఏమిటో నిర్మించిన రోడ్లు డ్రైన్లు తదితర అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాలు ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. వల్లూరు స్మశాన వాటికకు వెళ్లేందుకు కాలువపై రూ .8.50 లక్షలతో నిర్మించిన కాలిబాట వంతెనను ఎమ్మెల్యే చినరాజప్ప ప్రారంభించారు. అనంతరం అచ్చంపేటలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరము, ఎంపీడీవో కే హిమామహేశ్వరి, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు మండల టిడిపి అధ్యక్షులు తోటకూర శ్రీనివాసు, టిడిపి నాయకులు కొప్పిశెట్టి రాజా, బచ్చుల జెమ్మి, గ్రామ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెదేపా మండల కమిటీ సభ్యులు నియామకాలు: రెండవసారి అధ్యక్షులుగా తిరుమలరెడ్డి

ప్రజాభూమి, రామచంద్రపురం



తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం తెదేపా మండల కమిటీ సభ్యుల నియామకాలు సోమవారం మండలంలోని మిట్టూరు కమ్యూనిటీ హాల సమావేశంలో ప్రకటించిన మండల పరిశీలకులు గణపతి నాయుడు. రెండోవసారి మండల పార్టీ అధ్యక్షుడుగా మేకల తిరుమలరెడ్డి ఏకగ్రీవం. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం మిట్టూరు కమ్యూనిటీ హాల్లో సోమవారం మండల తెలుగుదేశం పార్టీ పరిశీలకులు గణపతి నాయుడు మండల కమిటీ సభ్యులను ప్రకటించారు. ఈ కమిటీలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా మేకల తిరుమలరెడ్డి, ఉపాధ్యక్షులుగా తానికొండ మోహన మురళి, కొట్టే గిరిధర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ గా రావిల్ల గిరిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లుగా నడవలూరు కమలాకర్ రెడ్డి, రాఘవేంద్ర నాయుడు, తాటి రెడ్డి వెంకటేష్ రెడ్డి, సెక్రటరీలుగా చెరుకూరి రవి, వెంకటేష్, వాసు యాదవ్, ట్రెజరీగా మధుసూదన్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా రెండోసారి ఎన్నికైన మేకల తిరుమలరెడ్డినీ, ఎన్నికైన కమిటీ సభ్యులను ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరిశీలకులు గణపతి నాయుడు మాట్లాడుతూ మండలంలో కమిటీ నియామకాలను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు నియమించడం జరిగిందని, అలాగే పంచాయతీల్లో కమిటీ సభ్యులను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అలాగే కమిటీ నియామకాలలో అవకాశాలు లేని వారికి మంచి గుర్తింపు ఉంటుందని, అందరూ కలిసి సమన్వయంతో మండలంలో పార్టీ అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా తిరుమల రెడ్డి మాట్లాడుతూ రెండవసారి మండల అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు నాయకులకు, కార్యకర్తలకు, ముఖ్యంగా ఎమ్మెల్యే పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో నాయకులను కార్యకర్తలను ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకులు మునిశేఖర్, భాస్కర్ రెడ్డి మండల నాయకులు జనార్దన్ చౌదరి, కేశవుల నాయుడు, ఉమాపతి నాయుడు, జెడి జగన్, నరసింహారెడ్డి, కోలా హరిప్రసాద్, మధుసూదన్ రెడ్డి, జయ చంద్ర నాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు ప్రారంభం.

**కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైను మంజూరు ద్వారా ప్రజల చిరకాల నెరవేరబోతుంది.**
**ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కోటమి ప్రభుత్వం నెరవేర్చుతోంది.**
**రూ.450 కోట్లతో నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం.**
**ఏలూరు జిల్లా లింగపాలెం మినీ మహానాడులో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని వివరించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న పరిపాలన దక్షుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. చింతలపూడి నియోజకవర్గం లింగపాలెంలో ఆదివారం రాత్రి జరిగిన మినీ మహానాడుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేలు సొంగా రోషన్ కుమార్, చింతమనేని ప్రభాకర్, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, నియోజకవర్గం పరిధిలోని నాయకులతో కలిసి ఆంధ్రుల ఆరాధ్య దైవం, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ మాట్లాడుతూ చింతలపూడి, దెందులూరు నియోజకవర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యేలు సొంగా రోషన్ కుమార్, చింతమనేని ప్రభాకర్ ఎనలేని కృషి చేస్తున్నారని, వారికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో చేపట్టిన ఎమ్మెస్ఎంఈని చింతలపూడి నియోజకవర్గానికి మంజూరు చేయగా, 70 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈకి ఇటీవల శంకుస్థాపన చేసామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతున్నట్లు ఎంపీ ప్రకటించారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైన్ కు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో త్వరలోనే ఈ పనులు కూడా ప్రారంభమవుతాయని ఎంపీ స్పష్టం చేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు తాను కూడా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు ఎంపీ తెలిపారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన మరుక్షణం పామాయిల్ రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గిట్టుబాటు ధర కల్పించామని, అలాగే పొగాకు రైతులకు పరిమితి నిబంధనలు సదలించడం ద్వారా రూ. 106 కోట్లకు పైగా లబ్ధి చేకూర్చామని ఎంపీ వివరించారు. కోకో రైతులు సమస్యలు కూడా ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని, ఆయన ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి గిట్టుబాటు ధర కల్పించే దిశగా కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన మరుక్షణం రాష్ట్రంలోని రహదారుల రూపురేఖలు మారి నూతన శ ో బ , ్ న ం సంతరించుకున్నాయని, అదేవిధంగా ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో చాలా వరకు రహదారులను అభివృద్ధి చేశామని, ఇంకా అక్కడక్కడ మిగిలిన రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాబడుతున్నట్లు ఎంపీ హామీ ఇచ్చారు. చింతలపూడి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ సమస్య కొలిక్కి వచ్చిందని, త్వరలోనే పరిష్కారమ వుతుందని ఎంపీ తెలిపారు. ఇప్పటికే చింతలపూడి నియోజకవర్గం పరిధిలో ఎంఎస్ఎంఈ ఏర్పాటు చేస్తుండగా, మరో నాలుగు నియోజకవర్గాలకు త్వరలోనే పరిశ్రమలు రానున్నట్లు ఎంపీ ప్రకటించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు మొదటి విడతగా ఏలూరు జిల్లాలోని 50 ఉన్నత పాఠశాలలకు రూ. 2 కోట్ల విలువైన ల్యాబ్ పరికరాలు ఇటీవల పంపిణీ చేశామని, ఇది కూడా తమ కూటమి ప్రభుత్వం ఘనతగా ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఎమ్మెల్యేలతో కలిసి తాను చేసిన కృషి వల్ల కొల్లేరు ప్రాంత ప్రజల దీర్ఘకాలిక సమస్యకు కాస్త వెసులుబాటు లభించిందని, త్వరలోనే తమ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుందని ఎంపీ భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేశారని ఎవరైనా అడిగితే ఎప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులను సగర్వంగా ప్రజలకు వివరించాలని ఎంపీ శ్రేణులకు సూచించారు. నిరుద్యోగ యువతకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం గతంలో జాబ్ మేళా నిర్వహించి, 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని, కనీసం 6 వేలకు పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం జూన్ 6న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీ ప్రకటించారు. ప్రజల ఆశీస్సులతో గెలిచిన తాము వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు.

## వైభవంగా ముగిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి వసంతోత్సవాలు..!

ప్రజా భూమి, చంద్రగిరి:





శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన వసంతో త్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు.

**వసంతోత్సవములు ప్రాముఖ్యత :**

శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారికి శ్రీవిశ్వావసు నామ సంవత్సరం, వైశాఖ మాసంలో త్రయాహ్నిక దీక్షతో ఈ మూడు రోజులు శ్రవణ నక్షత్రం నాడు పరిసమాప్తి అయ్యే విధంగా వసంతోత్సవ సేవ వేఖానసాగ మోక్తంగా వసంతోత్సవాలను నిర్వహిస్తారు. వసంత ఋతువులో ప్రకృతి ద్వారా ఆవిర్భవించిన ఫలములు, పుష్పములు స్వామికి సమర్పించి సర్వజగద్రక్షకుడిగా సర్వాంతర్యామిగా స్వామిని ప్రార్థించి ఆ శ్రీనివాసుని దివ్యానుగ్రహం పొందుటయే ఈ వసంతోత్సవం యొక్క అంతరార్థం. ఉదయం 8.30 నుండి 9.00 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులు, శ్రీసీతారామ లక్ష్మణ, ఆంజనేయ స్వామి, రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణుని ఉత్సవమూర్తులను వసంత మండపంలోకి వేంచేపు చేసి ఆస్థానం నిర్వహించారు.

మధ్యాహ్నం 1.45 నుండి 3.30 గంటల వరకు ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వైభవంగా జరిగింది. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యహవచనం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద్య నివేదనలో భాగంగా క్షీర(పాలు), దధి(పెరుగు), మది(తేనె), నారికేళం(కొబ్బరినీళ్లు), హరిద్రోదకం(పసుపు), గంధోధకం(గంధం)తో స్నపనం నిర్వహించారు. వీటిని చక్రధార, శంఖధార, సహస్రధార, మహాకలశాభిషేకాలను వైఖనస ఆగమయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలసూక్తం, విష్ణుసూక్తం, దశ శాంతి మంత్రములు, తైత్తరీయ ఉపనిషత్తు, దివ్య ప్రభంధములో అభిషేక సమయంలో అనుసంధానము చేసే నిరాట్టమ పాశురాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒకో క్రతువులో ఒక మాల వంతున మొత్తం ఏడు రకాల మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఇందులో కురువేరు (వట్టివేరులో ఒకరకం), వట్టివేరు, రోజా, మల్లె, సంపంగి, గులాబి, దవణం, తులసి మాలలు స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. కాగా సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు ఊంజల్ సేవ,రాత్రి స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో పి.వరలక్ష్మీ, ఏఈవో ఎం.గోపినాథ్, సూపరింటెండెంట్ వి.రమేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు డి.మునికుమార్, ఎం.ధోనీ శేఖర్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కళలను, కళాకారులను ప్రోత్సహించాలి.

## రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



స్థానిక వైయంహెచ్ఏ హాల్లో దివ్యశ్రీ ఆలపాటి రామచంద్ర రావు శతజయంతి ఉత్సవాలలో సోమవారం రాత్రి రాష్ట్ర గృహనిర్మాణ,రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్,డాక్టరు కామినేని శ్రీనివాస్,ఏపి నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ సంయుక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన నాటికలను మంత్రి కొలుసు పార్థసారథి కొద్దిసేపు తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ దివ్యశ్రీ ఆలపాటి రామచంద్ర రావు శతజయంతి ఉత్సవాలలో పాల్గొనుట ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. కేవలం 20 సంవత్సరాలు వయసులోనే ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి అగరబత్తి తయారికీ నాంది పలికి ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. వారి తనయులు వారసత్వంగా అగర్బత్తిని మరింత అభివృద్ధి చేసి దేశ విదేశాలలో ఎగుమతి చేస్తూ మంచి బ్రాండుగా తీర్చిదిద్దారన్నారు. మొట్టమొదటగా కేవలం ఇద్దరు మహిళా కార్మికులచే ప్రారంభించి ఈ రోజున 2500 మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరిందని అన్నారు. ఆయన దాతృత్వం గల మహా మనిషి అని వారి కుమారులు కూడా అదే దారిలో పయనిస్తూ ఎన్నో మంచి కార్యక్రమాలతో పాటు అంబికా కృష్ణ శాసనసభ్యులుగా ప్రజా సంక్షేమానికి,అభివృద్ధికి మంచి సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీశాసనసభ్యులు అంబికా కృష్ణ,ఘంటా మురళీరామ కృష్ణ,అంబికా ప్రసాదు,వైయంహెచ్ఏ అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వరరావు, కార్యదర్శి కె.వి. సత్యనారాయణ,అంబికా అభిమానులు,నాటక రంగ అభిమానులు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677